తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
4 ఆగస్టు 2026
పేజీలు - 8

## దర్యాప్తు నాణ్యత, రికార్డుల నిర్వహణ, చట్టాలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలి

- **మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్**



**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (జనం సాక్షి):** పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, ముఖ్యంగా స్టేషన్ రైటర్ల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం, దర్యాప్తు ప్రమాణాలను మెరుగుపరచడం, రికార్డుల నిర్వహణలో నైపుణ్యం సాధించడం, చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించడం లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వారంరోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డా. శబరీష్, (ఐపీఎస్) సోమవారం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 2018, 2020, 2024 బ్యాచ్‌లకు చెందిన పోలీసు సిబ్బంది పాల్గొంటున్నారు. అనుభవజ్ఞులైన పోలీసు అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్ఐలు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించగా, ఇద్దరు ఏఎస్ఐలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు ట్రైనర్లుగా వ్యవహరిస్తున్నారు. శిక్షణలో పోలీస్ స్టేషన్ విధులు, దర్యాప్తు ప్రక్రియలు, రికార్డుల నిర్వహణ, ఎఫ్ఐఆర్ నమోదు, కేసు డాక్యుమెంటేషన్, కోర్టు సంబంధిత విధానాలు, సాక్ష్యాల సేకరణ, చార్జ్‌షీట్ తయారీ, కేసు డైరీ నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరగాలంటే ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా, నాణ్యతతో దర్యాప్తు చేయాలని సూచించారు. ప్రతి పోలీసు సిబ్బంది భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్ ), భారతీయ నాగరిక సురక్షా సంహిత (బిఎన్ఎన్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమం (బిఎస్ఏ) తో పాటు ఇతర సంబంధిత చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిబంధనల ప్రకారం స్వీకరించి, ఎఫ్ఐఆర్ నమోదు, కేసు ఫైళ్ల నిర్వహణ, సాక్ష్యాల సేకరణ, సాక్షుల మిగతా 16లో..

## ఆపరేషన్ ముస్కాన్-2026 విజయవంతం

- **జిల్లా కేంద్రంలో సంయుక్త ముగింపు సమావేశం నిర్వహణ**



**ములుగు, ఆగస్టు 3 (జనం సాక్షి):** సోమవారం రోజున ఆపరేషన్ ముస్కాన్ -2 ముగింపు సమావేశం నిర్వహించడం జరిగింది. గత నెల రోజులుగా ములుగు జిల్లా వ్యాప్తంగా పిల్లలను గుర్తించి,రక్షించి వారికి అవసరమైన సంరక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, బాల కార్మికులు,ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను గుర్తించి మొత్తం 138 మంది చిన్నారులను రక్షించడం జరిగింది. వీరిలో 86 బాలురు మంది,52 మంది బాలికలు ఉన్నారు. ఇందులో 24 మంది బాల కార్మికులు,112 మంది డ్రాప్‌అవుట్ పిల్లలు,1 రన్‌అవే చైల్డ్, అనాథ బాలుడు ఉన్నారు. డ్రాప్‌అవుట్ పిల్లల్లో కొందరికి పాఠశాలల్లో తిరిగి ప్రవేశం కల్పించగా,ఆశ్రయం లేని బాలికలను ములుగు బాలసదన్‌లో, బాలురను ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ముస్కాన్ ఇన్‌చార్జ్,డిఎస్పి డిసిఆర్బి ఈ.కిషోర్ కుమార్ ముస్కాన్ టీమ్ సభ్యులను అభినందించారు. బాల్యవివాహాలు, బాల కార్మికత్వం,పిల్లలపై ఎలాంటి వేధింపులు జరిగినా నిర్లక్ష్యం చేయకూడదని, ప్రతి పిల్లవాడు పనిలో కాకుండా పాఠశాలలో ఉండేలా చూడాలని సూచించారు. డిఎల్ఓ వి.వినోద జిల్లాలో నమోదైన 8 ఎస్ఐఆర్ ల్లో ఎక్కువగా బాల కార్మికత్వానికి సంబంధించినవేనని, బాల కార్మికులపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. డిడబ్ల్యుఓ ప్రేమలత ములుగు జిల్లా ఎస్ఎస్సి ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. రక్షించిన డ్రాప్‌అవుట్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారు తిరిగి చదువుకునేలా అందరూ కలిసి కృషి చేస్తే వారి బంగారు భవిష్యత్తుకు మంచి మార్గం చూపినవారమవుతామని తెలిపారు.

### సబ్‌డివిజన్ వారీగా రక్షించిన చిన్నారులు...

ములుగు సబ్‌డివిజన్ 29 మంది,ఏటూరునాగారం సబ్‌డివిజన్: 109 మంది,ఆపరేషన్ సందర్భంగా బాల కార్మికులను పనిలో పెట్టుకున్నట్లు గుర్తించిన 08 మంది యజమానులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు తెలిపారు. మిగతా 16లో..

## టీబీ నిర్మూలనకు కృషి చేయాలి



- **శాఖలవారీగా పురోగతి నివేదికలు ఇవ్వాలి..**
- **సమీక్షా సమావేశాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశం..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో వేరువేరుగా సమీక్షలు నిర్వహించారు. టీబీ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి అనుమానితుడికి చర్మ పరీక్ష, ఛాతీ ఎక్స్‌రే, కఫం పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తృతంగా పరీక్షలు చేయాలని తెలిపారు. చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు, మధుమేహం, హెచ్ఐవీ వంటి సమస్యలు ఉన్నవారు అధిక ప్రమాదంలో ఉంటారని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. టీబీ బాధితుల కుటుంబ సభ్యులందరికీ స్క్రీనింగ్ చేసి అవసరమైన చికిత్స అందించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులు కేసుల గుర్తింపు, పరీక్షలు, చికిత్సతో పాటు పోషకాహార కిట్ల పంపిణీని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

### శాఖల వారీగా పురోగతి నివేదికలు ఇవ్వాలి..

అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై అధికారులతో సమావేశమయ్యారు. వేడుకలను అత్యంత వైభవంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖల ద్వారా సాధించిన పురోగతి, అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన పూర్తి నివేదికలను ఈ నెల 7లోపు జిల్లా ప్రజా సంబంధాల అధికారికి అందజేయాలని సూచించారు. పారిశుధ్యం, అలంకరణ, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రోటోకాల్ విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులను కోరారు.

ఈ సమావేశాల్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్ తో పాటు ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- **రేగొండ,కొత్తపల్లి గోరి మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర**
- **మొదటి సమావేశానికి గైర్హాజరైన పలువురు సర్పంచులు**
- **అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయా గ్రామాల ప్రజలు**

**రేగొండ,ఆగస్టు 03( జనం సాక్షి):** అధికారులు గ్రామ సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజక వర్గంలోని రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో,కొత్తపల్లి గోరి మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో వేరు వేరుగా నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గోరి కొత్తపల్లి మండల సంక్షేమ పథకాల అమలు, గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులపై మాట్లాడారు. మండలంలోని ప్రతి శాఖ సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించి, గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామ అవసరాలను గుర్తించి, సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ కార్యాచరణ రూపొందించి గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని మండల స్థాయి అధికారులకు సూచించారు. అనంతరం రేగొండ మండల సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. గుడిపల్లి గ్రామ సర్పంచ్ రాజేశ్వర్ రావు విద్యుత్ మిగతా 16లో..

## వాలంటీర్లు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురులో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం
- ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ముక్కెర ప్రకాష్ బాబు

**తొర్రూరు/ నెల్లికుదురు, ఆగస్టు 3 (జనం సాక్షి):** వాలంటీర్లు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ముక్కెర ప్రకాష్ బాబు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురులో ఎన్ఎస్ఎస్ యూనిట్--×, యూనిట్--×× ప్రోగ్రామ్ ఆఫీసర్లు మర్సకట్ల అనిల్ కుమార్, పెద్దూరి వెంకటేశ్వర్ ల ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ముక్కెర ప్రకాష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు పరిశుభ్రతను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకొని, సమాజంలో కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణను శుభ్రపరిచి, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సభ్యులు కవిరాజ్, రఘురామ్, మహేందర్, శ్రీనివాస్, యాకన్న, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు చదివి మంచి వైద్యులుగా ఎదగాలి



**నెరడిగొండ ఆగస్టు3(జనంసాక్షి):** ఉన్నత చదువులు చదివి మంచి వైద్యులుగా ఎదిగి,గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఇచ్చోడ మండలంలోని చించోలి గ్రామస్తులు పేర్కొన్నారు. చించొలి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో అద్భుతమైన ప్రతిభ కనబరచి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.ఈ పరీక్షలో కేంద్రే సృష్టి 551 మార్కులు,గీత్తే సేజల్ 448 మార్కులు సాధించారు.వీరిద్దరూ తమ తమ కేటగిరీలో మెరిట్ ర్యాంకులు సాధించి వైద్య సీటు దిశగా అడుగులు వేశారు.వారి విజయానికి గుర్తుగా సోమవారం గ్రామస్తులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఇద్దరు విద్యార్థినులను శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ "ఉన్నత చదువులు చదివి మంచి వైద్యులుగా ఎదగాలి. గ్రామానికి,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడంతో పాటు సమాజానికి సేవ చేయాలని సూచించారు. విద్యార్థినుల కృషిని, తల్లిదండ్రుల త్యాగాన్ని గ్రామస్తులు అభినందించారు.వారి విజయం గ్రామంలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు.యువకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సంతోషకరం

- సర్పంచ్ బొడ్డు దత్తాత్రి
- జిల్లా పరిషత్ పాఠశాలకు రూ.50 వేల విలువైన బెంచీల విరాళం



**సిరికొండ ఆగస్టు 03 (జనం సాక్షి) :** సమాజంలోని దాతలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావడం సంతోషకరమని గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మాజీ సర్పంచ్ షేక్ అన్వర్ హుస్సేన్ తన తండ్రి, మాజీ ఎంపీటీసీ జ్ఞాపకార్థం రూ.50 వేల విలువైన 09 డబుల్ డెస్క్ బెంచీలను సోమవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ బడుల్లో మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. విద్యాభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని, షేక్ అన్వర్ హుస్సేన్ అందించిన విరాళం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోకల రాజు, ఇమామ్, బషీర్, జైనూర్, అల్లం ఇమామ్, కంచం లక్ష్మణ్, బాలాజీ, ఏఈఓ సునీల్, రషీద్, రంజాన్, మాజీ సర్పంచ్ పెందూర్ అనిల్ కుమార్, సోమనాథ్, దత్తు, సునీల్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**నేరడిగొండ ఆగస్టు3(జనంసాక్షి):** మండల కేంద్రంలోని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ క్యాంపు కార్యాలయంలో బోథ్ మండలంలోని మందబొగుడ గ్రామానికి చెందిన 15మంది గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం రోజున ఈ సందర్భంగా ఆడే గజేందర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విశ్వాసంతో తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరంఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తోందని అన్నారు. గ్రామాల అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుమారి పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్,జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అందురు సర్పంచ్ పృథ్వీ నక్కలవాడ సర్పంచ్ నవీన్ బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి నాయకులు జాదవ్ ఉమేష్ సుభాష్ మురళి సంజీవ్ రమేశ్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ బ్యూరో , ఆగస్టు 03,( జనంసాక్షి )** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులందరూ తప్పనిసరిగా ప్రతి రోజూ ముఖ గుర్తింపు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులంతా తప్పనిసరిగా ప్రభుత్వ విద్యాసంస్థలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని చెప్పారు. తనిఖీ వివరాల నివేదికలు సంబంధిత యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో 'తల్లిపాల వారోత్సవాలు'



**సారంగాపూర్,ఆగస్టు3(జనం సాక్షి)** సారంగాపూర్ మండలంలోని అడెల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో 'తల్లిపాల వారోత్సవాలను' సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దండు సాయన్న కార్యదర్శి రజిత హాజరై అన్నప్రసన అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గర్భిణులు, బాలింతలు మరియు తల్లులకు తల్లిపాల విశిష్టతపై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాలింతలు పాల్గొన్నారు.

## పుట్టిన పిల్లలకు ముర్రు పాలు తాగించాలి

### పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్

**చెన్నారావుపేట, ఆగస్టు 3 ( జనం సాక్షి ):** పుట్టిన పిల్లలకు వెంటనే మురుపాలు తాగించాలని పాపయ్య పేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ అన్నారు.మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ తల్లి వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరమన్నారు. ప్రతి తల్లి తప్పనిసరిగా పుట్టిన ప్రతి బిడ్డకు 6 నెలల నుండి 2 సంవత్సరాల వయసు వరకు తప్పనిసరిగా తల్లి పాలు తాగించాలన్నారు. తల్లిపాలు తాగించడం వల్ల పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తల్లి పాలే పిల్లలకు బలమని పిల్లలు ఆరోగ్యంగా ఉండడమే తల్లితండ్రులకు గొప్ప ఆస్తి అని కొనియాడారు. తల్లులకు గుడ్లు, బాలమృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డ్ సభ్యులు గుర్రం రవి, అంగన్వాడి టీచర్ మొగిలి పుష్పలత, ఆయా పల్లె లక్ష్మీ, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.



## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో బానోతు భద్రు



**మంగపేట, ఆగస్టు03 (జనంసాక్షి)** మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో గల నూతన పెన్షన్ దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశాల మేరకు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బానోత్ భద్రు ఒక ప్రకటనలో కోరారు. వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేయూత పెన్షన్ల కోసం నేటి వరకు కూడా దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే, వారు 05.08.2026 తేదీ సాయంత్రం 5:00 గంటలలోపు దరఖాస్తులను సమర్పించాల్సిందిగా ఆయన సూచించారు. ఈ యొక్క దరఖాస్తులను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులకు గాను లేదా నేరుగా మంగపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించవచ్చు అని ఆయన స్పష్టం చేశారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి




**కాసిపేట ఆగస్టు 3 ( జనం సాక్షి )** కాసిపేట మండలంలోని రేగులగూడ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ కాసిపేట మండల ఇంచార్జి సోదరి సురేష్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి లో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేగులగూడ గ్రామానికి మిషన్ భగీరథ తాగునీరు పది రోజులకు ఒకసారి మాత్రమే సరఫరా అవుతోందని, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గ్రామంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించి, ప్రతి రోజు మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రత్నం రాజన్న, గెడం లక్ష్మణ్, గెడం వెంకటేష్, చిరంజీవి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానం



**సారంగాపూర్,ఆగస్టు3(జనం సాక్షి)** మండలంలోని హనుమంతండ గ్రామ పంచాయతీగా నిధులు నిర్వంచిన రాజేందర్ బదిలీపై వెళ్తున్నారు.గ్రామానికి అందించిన సేవలను గుర్తించి మాజీ గ్రామ ఉపసర్పంచ్ చవాన్ ప్రకాష్ గ్రామ నాయకులు శాలువాతో సన్మంచి వీడ్కోలు తెలిపారు.

## ఇంచార్జి తహశీల్దార్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**సిరికొండ ఆగస్టు 03 (జనం సాక్షి) :** సిరికొండ మండల ఇంచార్జి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్‌ను సోమవారం బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెంటన్న, రోహిదాస్, సూర్యాకాంతం, రఘురాం, చందు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ నెస్ సెంటర్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి

### వెల్ నెస్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి ఆగష్టు 3 (జనం సాక్షి) :** వెల్ నెస్ సెంటర్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎన్. రవి అన్నారు. సోమవారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల పక్కన ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు, పెన్షనర్లకు వైద్య సేవలను అందించే వెల్ నెస్ సెంటర్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెల్ నెస్ సెంటర్ లోని జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, డెంటల్, కంటి విభాగం, ల్యాబ్, ఫార్మసీ, ఓపీ విభాగాలను పరిశీలించారు. ఎంతమంది వైద్యులు, సిబ్బంది విధులకు హాజరయ్యారని అదనపు కలెక్టర్ వెల్ నెస్ సెంటర్ ఇన్ ఛార్జ్ డాక్టర్ సుష్మితను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. అక్కడికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన పేషంట్లతోనూ మాట్లాడి వైద్య సేవలు ఎలా ఉంటున్నాయని అడిగారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ వెల్ నెస్ సెంటర్ కు వచ్చే పేషంట్లకు ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. వెల్ నెస్ సెంటర్ వద్ద పరిసరాలు బాగుండాలన్నారు. ప్రత్యేక విభాగాల వైద్య నిపుణుల చేత కూడా వైద్య సేవలను పేషంట్లకు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ల్యాబ్ ద్వారా పేషంట్లకు అవసరమయ్యే వివిధ పరీక్షలని నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, వైద్యులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతకు ఆధునిక సదుపాయాల కల్పన

- శానిటరీ నాప్‌కిన్ ఇన్‌సినిరేటర్లను పంపిణీ
- అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.



**ములుగు ప్రతినిధి,జూలై 03(జనంసాక్షి).** బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతకు ఆధునిక సదుపాయాల ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి శానిటరీ నాప్‌కిన్ ఇన్‌సినిరేటర్ యంత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారులకు, కేజీబీవీ జిల్లా సమన్వయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ గత ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో పంపిన ప్రతిపాదనల మేరకు ఈ ఏడాది జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మొత్తం 27 శానిటరీ నాప్‌కిన్ ఇన్‌సినిరేటర్ యంత్రాలు జిల్లాకు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిలో బీసీ సంక్షేమ శాఖకు ఒకటి, మైనారిటీ సంక్షేమ శాఖకు రెండు, ఎస్సీ సంక్షేమ శాఖకు ఒకటి, విద్యాశాఖకు పది, గిరిజన సంక్షేమ శాఖకు పదమూడు యంత్రాలు కేటాయించినట్లు వెల్లడించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణలో రుతుక్రమ పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, విద్యాసంస్థల్లో వినియోగించిన శానిటరీ నాప్‌కిన్లను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యంత్రాలను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు ప్రతి నెల వాటి వినియోగ వివరాలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలోని స్వచ్ఛ భారత్ మిషన్ విభాగానికి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. త్వరలో సాంకేతిక నిపుణులు సంబంధిత విద్యాసంస్థలకు వచ్చి యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, స్వచ్ఛ భారత్ మిషన్ సిబ్బంది, చల్వాయి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్‌లో హెల్త్ చెకప్




**ఆత్మకూర్, ఆగస్టు 3( జనం సాక్షి):** ఆత్మకూరు మండలం లోని గొల్లవాడ, కామారం , ఆత్మకూరు గ్రామంలలో ఎంపీపీస్ స్కూల్స్,, అంగన్వాడీ సెంటర్స్ నందు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ చెకప్ కార్యక్రమం నందు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఎంపీపీ స్కూల్స్ నందు 64 మందికి స్క్రీన్ చేయడం జరిగింది. వారికి జలుబు దగ్గు జ్వరానికి సంబంధించిన మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్ టెక్నిక్, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే టెలి మానస్ కాల్ 14416 మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా " పుష్పలీల పెద్దపూర్ పిడిఎమో, హెల్త్ అసిస్టెంట్ సాంబయ్య , ఏఎన్ఎంలు సునీత ఆశాలు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### ఎంఈఓ కోడెపాక రఘుపతి



**చిట్యాల, ఆగస్టు 03( జనం సాక్షి):** మండలంలోని నవాబుపేట ప్రాథమిక పాఠశాల ప్రీ ప్రైమరీ పాఠశాలగా ఎంపికైనట్లుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ. కోడెపాక రఘుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఒక ఇన్స్ ట్రక్టర్, ఆయా పోస్టులకు అర్హులైన స్థానికులు ఈ నెల 5 బుధవారం సాయంత్రం 4గంటల లోపు ఎమ్మార్సీ చిట్యాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇన్స్ ట్రక్టర్ పోస్టుకు ఇంటర్, ఆయా పోస్టుకు 7వ తరగతి విద్యా అర్హత ఉన్నవాళ్లు స్థానికులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేవారు టెన్త్, ఇంటర్, ప్రీ ప్రైమరీ, బిఈడి, రెసిడెన్సీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఒక పాస్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# తల్లిపాలే శిశువుకు తొలి టీకా

### చిట్యాల గ్రామపంచాయతీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**నిర్మల్ రూరల్ , ఆగస్టు 03,( జనంసాక్షి)** చిట్యాల గ్రామపంచాయతీలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిడ్డ జన్మించిన గంటలోపే ముర్రుపాలు (కొలస్ట్రం) పట్టించాలని, ముర్రుపాలే శిశువుకు తొలి టీకా అని వైద్య నిపుణులు సూచిస్తున్నారని అవగాహన కల్పించారు. జననం నుంచి తొలి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఈ కాలంలో బిడ్డకు అవసరమైన అన్ని రకాల పోషకాలు తల్లిపాలలోనే లభిస్తాయని వివరించారు. ఆరు నెలలు పూర్తయిన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందిస్తూ, కనీసం రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సర్పంచ్ సుప్రియ, ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయగౌరి, ఉప సర్పంచ్ రమేష్, గ్రామ కార్యదర్శి వనిత, వార్డు సభ్యుడు సాయందర్, మిషన్ శక్తి బృందం సభ్యులు, అంగన్వాడీ టీచర్లు అర్చన, అనిత, ఆయా చిన్నమ్మతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, ఆరోగ్యకరమైన శిశు సంరక్షణకు తల్లిపాలే ఉత్తమమని పేర్కొన్నారు.

## మహిళల, చిన్నారుల రక్షణే పోలీస్ శాఖ తొలి ప్రాధాన్యత

### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03(జనంసాక్షి ):** మహిళలు, చిన్నారుల రక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా కేంద్రాల ద్వారా నిరంతరం సేవలు అందిస్తున్నామని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. జూలై నెలలో జిల్లా వ్యాప్తంగా షీ టీం ఆధ్వర్యంలో 30 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు, విద్యార్థినులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, మహిళల భద్రత అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. అలాగే 98 హాట్స్పాట్ ప్రాంతాలను గుర్తించి నిఘా నిర్వహించడంతో పాటు, 9 మందిని రెడ్హ్యాండెడ్గా పట్టుకుని, 12 ఫిర్యాదులు స్వీకరించగా ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేసి, 02 కేసులో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు వెల్లడించారు. మహిళలు, చిన్నారులు వేధింపులు, హింస లేదా సైబర్ వేధింపులకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను లేదా షీ టీంను సంప్రదించాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, వీడియోలను పంచుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సహాయం కోసం ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం 8712670564, కాగజ్నగర్ డివిజన్ షీ టీం 8712670565 లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఆగస్ట్ 9న గాంధారి మైసమ్మ బోనాల జాతర





**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 03(జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గాంధారి మైసమ్మ ఆలయంలో బోనాల జాతరను ఈ నెల తొమ్మిదవ తేదీన వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతరకు సంబంధించిన గోడప్రతులను సోమవారం ఆలయంలో సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కుల సమ్మయ్య మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మైసమ్మ తల్లి బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బోనాలను అమ్మవారికి సమర్పించే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే క్యాతనపల్లి మున్సిపాలిటీ అధికారులు సిబ్బందితోపాటు, అటవీశాఖ అధికారులు సిబ్బంది జాతరకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆషాడ మాసం చివరి ఆదివారం రోజున నిర్వహిస్తున్న జాతరకు జిల్లా నుండే కాకుండా ఆసిఫాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని, జాతరను విజయవంతం చేయడానికి భక్తులు సహకరించాలని కోరారు. 9వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జాతర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి పిఎం సత్యనారాయణ, కనకయ్య, మొండి, కందునూరి రాజయ్య, వీనంక కుమార్, మొగిలి ఓదెలు, పారిపల్లి తిరుపతి, బీమ శరత్, గట్టయ్య, పూజారి లవకుమార్ పాల్గొన్నారు.

## జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వాహనాల బహిరంగ వేలం విజయవంతం

### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి బాలమణి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03(జనంసాక్షి ):** జిల్లా అటవీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరి 30న నిర్వహించిన వాహనాల బహిరంగ వేలం విజయవంతంగా పూర్తయిందని జిల్లా అటవీ అధికారి బాలామణి ఒక ప్రకటనలో తెలిపారు. వేలం ప్రక్రియలో మొత్తం 32 వాహనాలను విక్రయానికి ఉంచగా, వాటిలో 31 వాహనాలకు విజయవంతంగా వేలం జరిగిందని తెలిపారు. ఈ వాహనాల విక్రయం ద్వారా ఆసిఫాబాద్, కాగజ్నగర్ అటవీ డివిజన్లకు కలిపి 4 లక్షల 46 వేల 260 రూపాయల ఆదాయం సమకూరిందని తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు టెండర్ మొత్తం 96 దరఖాస్తు ఫారాల ను విక్రయించగా ఒక్కో దరఖాస్తు ఫారం ధర 590 రూపాయలు కాగా, వాటి ద్వారా 56 వేల 640 ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ వేలం ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడం జరిగిందని తెలిపారు.

## ఫీజుల బకాయిల విడుదలకు బీజేవైఎం సంతకాల సేకరణ



**నిర్మల్ టౌన్, ఆగస్టు 3: (జనంసాక్షి)** రాష్ట్రంలో విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు కళాశాలల్లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.15 వేల కోట్ల మేర ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వెంటనే నిధులు విడుదల చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సూరజ్ నాయక్, సాత్విక్, బీజేవైఎం నాయకులు కందుల హరీష్, వెంకటేష్, భరత్, విజయ్, సృజన్, బంటి, చరణ్, దీక్షిత్, అనిల్, శ్రీకాంత్, మధు, ప్రణయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్పీ ఆకస్మిక తనిఖీ

### పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం..



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 3: (జనంసాక్షి )** నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, నమోదైన కేసుల పురోగతి, పెండింగ్ కేసులు, ఫిర్యాదుల పరిష్కార తీరును సమీక్షించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణకు పెట్రోలింగ్ను మరింత పటిష్టం చేయడంతో పాటు మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెంచేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ సమ్మయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ దరఖాస్తులను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 81 దరఖాస్తులు రాగా, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు పంపినట్లు తెలిపారు. గత వారం వరకు ఉన్న 144 దరఖాస్తులు, ముఖ్యమంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన 47 దరఖాస్తులు ఇంకా పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. పాత, కొత్త అర్జీలను రాబోయే వారం రోజుల్లో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి


## జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిది, ఆగస్టు 3(జనంసాక్షి).** స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తాగేడు మైదానం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు స్టాల్ లు ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగు నీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, ఎస్డీసి ప్రతాప్, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

## ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,ఆగస్టు 3 (జనంసాక్షి):** ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి మొత్తం 15 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును ఎస్పీ శ్రద్ధగా విని, సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేదా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజలకు మరింత చేరువగా ఉండి శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర, పారదర్శకమైన సేవలు అందించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# భారత్ మెస్‌కు వెళ్లే జాయింట్ ప్యాసేజ్‌ను మూసివేయడం అన్యాయం

## భవన నిర్మాణ అనుమతులపై విచారణ చేయాలి



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 03 (జనం సాక్షి)** వరంగల్ చౌరస్తా సమీపంలోని భారత్ మెస్ కు వెళ్లే జాయింట్ ప్యాసేజ్ ను మూసి వేయడంపై ఆవేదనతో మెస్ యజమాని మారుతి వరంగల్ మున్సిపల్ కమిషనర్ కు సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో తాను పేర్కొన్న విషయాలు ఈ విధంగా ఉన్నాయి నగరంలో ఎన్నో సంవత్సరాలుగా భారత్ మెస్ పేరుతో ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందిస్తూ జీవనం సాగిస్తున్నాము. మా మెస్‌కు వెళ్లే దారి 1957 నాటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో స్పష్టంగా జాయింట్ ప్యాసేజ్ (ఉమ్మడి దారి)గా నమోదై ఉంది. అదే దారిని ఉపయోగించుకుంటూ మేము 30 యేండ్లుగా మా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాము.అయితే ప్రస్తుతం ఆ జాయింట్ ప్యాసేజ్‌ను ప్రైవేట్ స్థలంగా చూపిస్తూ గేటు ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలను అడ్డుకుంటున్నారు. దీంతో మా మెస్‌కు వచ్చే వినియోగదారులు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారు. మా వ్యాపారం కూడా గణనీయంగా దెబ్బతింటోంది.అంతేకాకుండా, జాయింట్ ప్యాసేజ్‌గా ఉన్న ప్రాంతంలో భవన నిర్మాణానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఏ నిబంధనల ప్రకారం అనుమతి మంజూరు చేసిందనే సందేహాలు ఉన్నాయి. 18 అడుగుల వెడల్పు గల గల్లీ/ఉమ్మడి దారికి సంబంధించిన నిబంధనలు పాటించబడ్డాయా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ జరపవలసిన అవసరం ఉంది.ఈ వివాదం కారణంగా మా మెస్‌కు వచ్చిన వినియోగదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ప్రజలకు సేవలందిస్తున్న హోటల్‌కు దారి లేకుండా చేయడం వల్ల మా జీవనోపాధి ప్రమాదంలో పడింది.కావున, ఈ వ్యవహారంపై వెంటనే విచారణ జరిపి 1957 నాటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, మున్సిపల్ బిల్డింగ్ పర్మిషన్, ఆమోదించిన ప్లాన్, రెవెన్యూ రికార్డులు మరియు ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించి, జాయింట్ ప్యాసేజ్‌కు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా అనుమతులు మంజూరై ఉంటే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయవలసిందిగా ఫిర్యాదుదారు మారుతి కోరాడు.

# మాజీ ఎమ్మెల్యే పెద్దికి నివాళులర్పించిన డప్పు కళాబృందం

**చెన్నారావుపేట, ఆగస్టు 3 ( జనం సాక్షి):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటం వద్ద పాపయ్యపేట గ్రామానికి చెందిన డప్పు కళాకారుల బృందం ఘనంగా నివాళులలర్పించింది. సోమవారం ఆయన చిత్రపటం వద్ద డప్పు కళాకారులు బృందం నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు . నర్సంపేట నియోజక వర్గానికి ఆయన చేసిన సేవలను కళాకారుల బృందం కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాపయ్యపేట డప్పు కళాకారులు పెరుక బాబు, పెరుక అశోక్, పెరుక వంశీ, పెరుక అనిల్, కన్నం సత్య, అక్కెల్లి చోటు, దామెర ప్రభు, గణేష్, శ్రీను, సదయ్య, ప్రకాష్, జన్ను రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# స్కూలు, అంగన్వాడి సెంటర్స్ లో హెల్త్ స్క్రీనింగ్



**ఆత్మకూరు, ఆగస్టు 3 (జనం సాక్షి):** ఆత్మకూరు మండల కేంద్రంలోని గూడెపహాడ్, మల్కాపేట , కొత్తగట్టు గ్రామంలలో ఎంపీపీస్ స్కూల్స్,, అంగన్వాడీ సెంటర్స్ నందు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ చెకప్ కార్యక్రమం నందు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఎంపీపీ స్కూల్స్ నందు 77 మందికి స్క్రీన్ చేయడం జరిగింది. వారికి జలుబు దగ్గు జ్వరానికి సంబంధించిన మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్ టెక్నిక్, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి నందు ఐదుగురిని స్క్రీన్ చేయడం జరిగింది. అలాగే టెలి మానస్ కాల్ 14416 మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా" కే. నర్సింగరావు అక్కంపేట పిడిఎమో, ఎం పీ హెచ్ ఎస్ రమేష్,హెల్త్ అసిస్టెంట్ అనిల్ కుమార్, ఏఎన్ఎంలు ఎల్లమ్మ, ఉమా, ఆశాలు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ

## వృధాగా పోతున్న త్రాగు నీరు



**చెన్నారావుపేట, ఆగస్టు 3 ( జనం సాక్షి):** మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీకి గురై త్రాగునీరు వృధాగా పోతున్న సంఘటన మండలంలోని తిమ్మరాయిని పహాడ్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం వెలుగులోకి వచ్చింది. తిమ్మరాయిని పహాడ్ క్రాస్ రోడ్డులో రోడ్డు పక్క నుండి వెళ్తున్న మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ గేట్ వాల్ వద్ద లీకేజీకి గురై త్రాగు నీరంతా బయటికి ఎగిసిపడుతూ వృధాగా పోతుంది. వెంటనే గేట్ వాల్ వద్ద లీకేజీకి గురై మిషన్ భగీరథ త్రాగునీరు వృధాగా పోకుండా సంబంధిత మిషన్ భగీరథ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం

## సర్పంచ్ తడక నీరజ - శ్రీనివాస్ గౌడ్



**ఆత్మకూర్, ఆగస్టు 3 (జనం సాక్షి):** తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నీరుకుళ్ళ సర్పంచ్ తడక నీరజ, కటాక్షపూర్ సర్పంచ్ ఎండి షబానా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రంజిత్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ, కటాక్షపూర్, తిరుమలగిరి గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు, రంజిత్, మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువుకు ఆరునెలల వరకు కచ్చితంగా తల్లపాలు పట్టించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి, పంచాయతీ కార్యదర్శి సాయిప్రియ, అంగన్వాడీ టీచర్లు షమీమా, పద్మ, మణెమ్మ, బుజ్జమ్మ, అరుణ, రమాదేవి, అనిత, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03 (జనంసాక్షి ):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ యువరాజ్ మార్మాట్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఎం డేవిడ్ జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని లింగాపూర్ మండలం పిట్టగూడ గ్రామానికి చెందిన వాళ్ళం వర్షాకాలం తాగునీరు అందడం లేదు తాగు నీరు అందించడం కోసం దరఖాస్తు సమర్పించారు. పెంచికల్ పేట్ మండల కేంద్రాశీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 ఏర్పాటు చేయటం కోసం అర్జి సమర్పించారు. రెబ్బెన మండలంలోని దేవలగూడ గ్రామంలో యూటర్న్ మూసివేయడం వాళ్ళ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు, ఈ యొక్క యూటర్న్ తక్షణమే ప్రారంభించాలని దరఖాస్తు సమర్పించారు. దహేగాం మండలం కమ్మర్‌పల్లి గ్రామానికి చెందినా సజ్జాత్ అలీ ఖాన్ ముత్తతది భూమి 5 గురు కుమారులు 3 కుమార్తెలు 8 మంది భాగం ఉన్నదున కమ్మర్‌పల్లి గ్రామ శివారులో సర్వే నెం. 21లో గల 12.2320 ఎకరాల భూమి విరాసత్ హక్కుల పట్టా మార్పిడిని నిలిపివేయాలని దరఖాస్తు సమర్పించారు. కెరమెరి మండలం సాంగ్వి గ్రామచెందినా మొహర్లె రమేష్ సాంగ్వి గ్రామములో 2024 లో మంజూరైన సీసీ రోడ్డు పనులు పూర్తి చేసినందుకుగాను రావలసిన పేమెంట్ (బకాయిలు) ఇప్పించాలని వినతి సమర్పించారు. వాంకిడి మండలం గోయాగం గ్రామంలోని తెలంగాణా మహారాష్ట్ర అంతర్ రాష్ట్ర సరిహద్దులో నాగదేవత భీమన్న గుడి జాతీయ రహదారిలో ఉన్న బోర్ వెల్ తలగించారు మళ్ళీ బోర్ వెల్ వేయుటకు దరఖాస్తు సమర్పించారు. రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పుల్లుభాయి 3 ఎకురాల భుములో పారెస్ట్ అధికారులు మొక్కలు పెడుతామని బెదిరిస్తునారు కావున జాయింట్ సర్వే చేసి కొత్త పట్టా ఇప్పించగలరు అని దరఖాస్తు సమర్పించారు. రెబ్బెన మండలం గోల్లేటి గ్రామానికి చెందినా జరుపుల జుమ్లి భాయి నా భర్త మరణించాడునా భర్త పేరు మీద ఉన్న అటవీ భూమి హక్కు పత్రము మార్చుట గురించి దరఖాస్తు సమర్పించారు. సిర్పూర్ మండలం మహాగావ్ గ్రామానికి చెందిన రాము రైతు భరోసా నిధులు జమచేయడం కోసం దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ



**చిట్యాల, ఆగస్టు 03( జనం సాక్షి):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే 'ఎరైవ్ ఒ అలైవ్' కార్యక్రమంలో భాగంగా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం విస్తృతంగా వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను ఆపి పోలీసులు, రవాణా శాఖ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనదారుల లైసెన్సులు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలను పరిశీలించారు. హెల్మెట్ ధరించని వారికి, సీట్ బెల్ట్ పెట్టుకోని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. 'ఎరైవ్ అలైవ్' కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను నివారించడం,ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా చూడటం అని అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. మల్లేష్, సబ్ ఇన్స్పెక్టర్ పోచంపల్లి సతీష్,రాజన్ కుమార్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుందర్ బృందం పాల్గొన్నారు.

# గ్రామాల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్



**చెన్నారావుపేట, ఆగస్టు 3 ( జనం సాక్షి):** గ్రామాల్లో బిజెపి శ్రేణులు బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చెన్నారావుపేట బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్ అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంగెం శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను నాయకులు, కార్యకర్తలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత బూత్ స్థాయి కార్యకర్తల పై ఉందన్నారు. అదేవిధంగా, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో చెన్నారావుపేట మండలంలో బిజెపి విజయం సాధించి కాషాయ జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు ఈదునూరి విజయ్ కుమార్ రెడ్డి, నమిండ్ల రాజు, నూకల కృష్ణ యాదవ్, శ్రావణ్ కుమార్, నరసింహ, అఖిల్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఎన్. రవి



**హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 3 (జనం సాక్షి) :**ప్రజావాణి వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఎన్. రవి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ తమ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు వినతులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్‌కు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ లిప్రజలు 252 వినతులనులి అందజేయగా అక్కడే ఉన్న జిల్లా అధికారులు, తహసీల్దార్లను వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఇన్చార్జ్ కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రజావాణి పోర్టల్ లో ఉన్న వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలు ప్రత్యక్ష బోధనా అనుభవాన్ని కలిగిస్తాయి

### బోజేర్వు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్



**చెన్నారావుపేట, ఆగస్టు 3 ( జనం సాక్షి):** క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ప్రత్యక్ష బోధనా అనుభవాన్ని కలుగచేయడంతో పాటు స్వీయ అభ్యసన అనుభవాలను పెంపొందిస్తాయని బోజేర్వు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ అన్నారు. సోమవారం క్షేత్ర పర్యటనలో భాగంగా పాఠశాలలో చదువుతున్న ఐదు, ఆరు, ఏడవ తరగతి విద్యార్థులకు పాఠశాలకు సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రం వద్దకు తీసుకువెళ్లి అక్కడ రైతులు, రైతు కూలీలు వేస్తున్న వరినాట్లను పరిశీలించడంతోపాటు పొలంలోకి దిగి స్వయంగా వరి నాట్లను వేసి ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. పరిసరాల విజ్ఞానంలో ఉన్న వ్యవసాయ పంటలు అనే పాఠ్యాంశము బోధనకు ప్రత్యక్ష అనుభవాన్ని కలిగించటానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వరి పొలంలో దుక్కి దున్నడం నుంచి పంట కోత కోసి ధాన్యము ఇంటికి వచ్చేవరకు జరిగే వివిధ ప్రక్రియలను విద్యార్థులకు వివరించారు. ఈ క్షేత్ర పర్యటనను విద్యార్థులు చక్కగా వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు పరమేశ్వర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్వేతశ్రీ, రాజు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజారోగ్యమే లక్ష్యం..

# వార్డులన్నింటిలో దోమల మందు పిచికారీ



**దేవరుప్పుల, ఆగస్టు 3 (జనం సాక్షి)** వర్షాకాలంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు దేవరుప్పుల మండల కేంద్రంలోని అన్ని వార్డుల్లో గ్రామపంచాయతీ సిబ్బంది ఆరోగ్యశాఖ సిబ్బంది సంయుక్తంగా దోమల మందు పిచికారీ నిర్వహించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండనివ్వొద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్ రెడ్డి కారోబార్ వెంకట్ రెడ్డి 4వ వార్డు సభ్యులు కారు పోతుల సందీప్. ఏఎన్ఎం. వసంత ఆశ వర్కర్లు శైలజ పుష్ప అనిత గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కోతుల దాడికి రోజుకు పందిమంది బలి

### జిల్లా అధికారులు పట్టించుకోని చర్యలు చేపట్టలని అన్నారం గ్రామ ప్రజల ఆవేదన



**మహదేవపూర్:ఆగస్టు 3 (జనంసాక్షి):** అన్నారం గ్రామంలో కోతుల సంఖ్య బీభత్సంమై కోతులదాడికి రోజుకుపదిమంది తీవ్రగాయాలు కావడం జరిగింది. కోతుల దాడికి అన్నారం గ్రామస్తులు రోజుకు పదిమంది తీవ్రగాయాల పాలు కావడం జరుగుతుంది.కోతుల దాడి నుండి తప్పించండి మా ప్రాణాలు కాపాడండి గ్రామ ప్రజలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. ఎన్నిసార్లు ఫారెస్ట్ అధికారులకు ప్రభుత్వ అధికారులకు పలుమార్లు చెప్పిన కూడా పట్టించుకునే నాధుడు లేదని గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అన్నారం గ్రామానికి చెందిన వెనగంటి రాజిరెడ్డి. వెన్నపురెడ్డిరాజేశ్వరి. అయిత రాజుభాయి.జక్కులశోభ, రత్న అన్విత, నాలుగవ తరగతి, తోటపల్లి వసంత తోటపల్లి రాజయ్య. వేమునూరు రవీందర్. రెడ్డిపల్లి రామయ్య. లను కోతులుదాడి చేయడంతో తీవ్ర గాయాల పాలు కావడం జరిగింది. తక్షణమే వారి కుటుంబ సభ్యులు మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్సకోసం తరలించడం జరిగింది. అదేవిధంగా గ్రామప్రజలు పలుసార్లు ఫారెస్ట్ అధికారులకు జిల్లా అధికారులకు ప్రజా ప్రతినిధులకు గ్రామంలోని పెద్దసార్లకు విన్నవించిన కాని పట్టించుకునే నాధుడే లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు రోజుకు గ్రామంలో కోతుల దాడులో గాయాల పాలైన బాధితులు చాలామంది ఉన్నారు. ఇంట్లో నుండి బయటకు వెళ్లాలంటే భయంకరంగా ఉంది. స్కూలుకు వెళ్లేచిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు, ఒంటరిగా నడిచి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. మరచిపోయి ఇంటి డోర్ తెరసి ఉంచారంటే వంట సామాగ్రి కథం. ఇల్లంతా కూరగాయల అంగడిగా మారుతుంది. వండిన అన్నం కూర గిన్నెలు ఇంట్లో ఉన్న నిత్య అవసర సరుకులను చెట్ల పైకి తీసుకుపోవడం జరుగుతుంది. ఊరంతా కోతుల దాడిలో గాయాలైన బాధితులే ఉన్నారు. పత్తి, వరి ,మిరప, శనిగ. కంది, పెసర వంటి పంటలు.కోతుల చేష్టలతో ఇంటికి చేరడం లేదు. కోతుల బెడద నుండి నిత్యం ప్రజలు నరకమనుభవిస్తున్నారు. కోతుల బాధతో పడుతున్న గ్రామ ప్రజలు . స్థానిక ప్రజాప్రతినిధులకు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్న ఫలితంలేదు, దీంతో కోతుల బెడద నాలుగు వంతులు పేరిగింది.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిది ఆగస్టు ,03(జనంసాక్షి)** ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు అందించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 దరఖాస్తులు రాగా, వాటిలో భూ సమస్యలు 11, ఇందిరమ్మ ఇళ్లకు 18, పెన్షన్లకు 26, ఇతర శాఖలకు సంబంధించినవి 12 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు.గతవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా కారణాలవల్ల క్రింది స్థాయి కార్యాలయాల్లో సమస్యను పరిష్కరించలేకపోతే, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఫిర్యాదుదారునికి తెలియజేయాలని, పై స్థాయి కార్యాలయంలో ఏ అధికారికి, ఏ విధంగా తమ సమస్యను తెలియజేయాలో క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజావాణి దరఖాస్తులు అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండకూడదని ఆదేశించారు.ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నుంచి వచ్చిన దరఖాస్తులను కూడా అధిక ప్రాధాన్యత ఇస్తూ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, ఎస్డీటి ప్రతాప్ అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



**కాళేశ్వరం , ఆగస్టు 3 , ( జనం సాక్షి) :**భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు.అనంతరం పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. రోడ్డు ప్రమాద కేసులకు సంబంధించిన వాహనాల స్థితిగతులు, వాటి పరిష్కార పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.రిసెప్షన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అదేవిధంగా స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణ, కేసు రికార్డుల నవీకరణ విధానాన్ని పరిశీలించి, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ నిర్వహించాలని ఆదేశించారు. రౌడీ షీటర్లపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించి, వారిపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడికి స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని అధికారులు, సిబ్బందికి ఎస్పీ గారు ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ వార్షిక తనిఖీలలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవ్‌పూర్ సీఐ వెంకటేశ్వర్లు ,కాళేశ్వరం ఎస్ ఐ తమాషా రెడ్డి , రెండవ ఎస్ ఐ భగవత్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## చెరువు నీరు విడుదల చేయాలని రైతుల వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,ఆగస్టు 3 (జనంసాక్షి):**గణపురం చెరువు నీరు విడుదల చేయాలని రైతులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. గతంలో ఎల్ నినో ప్రభావం పేరుతో కలెక్టర్ ఆదేశాలతో గణపురం చెరువు నీరు నిలిపివేయడంతో గణపురం శివారులో పంటలు నష్టపోయారు. ప్రస్తుతం రైతులు నారుమళ్లు పోసుకోగా వర్షాలు కూడా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో గణపురం పీఏసీఎస్ వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు ఆధ్వర్యంలో రైతులు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి అందజేశారు. వెంటనే గణపురం చెరువు నుండి పొలాలకు నీరు విడుదల చేయాలని, నీటి ఎద్దడితో దెబ్బతిన్న 27 ఎకరాలకు పరిహారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రామప్ప సరస్సు నుండి 30 రోజులకు 10 టిఎంసీల నీరు విడుదల చేయాలని, ఉదయం 7 గంటల నుండే నీరు ఇవ్వాలని, నీటి పంపిణీలోని అక్రమాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు సుమారు వంద మంది పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రునికి స్నేహితుల ఘన నివాళి



**గోవిందరావుపేట: ఆగస్ట్03 (జనం సాక్షి ):** పసర గ్రామానికి చెందిన జాడి యుగేందర్ ఇటీవల రెండు కిడ్నీలు పనిచేయక అకాల మరణం చెందిన మిత్రుడు కుటుంబాన్ని,1995--96 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన తోటి స్నేహితులు అందరూ కలిసి పరామర్శించారూ.సుమారు పది సంవత్సరాలు కలిసి చదివిన ఆప్త మిత్రుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమనీ స్నేహితుని కుటుంబానికి వారి వంతు అండగా నిలవాలనే ఉద్దేశంతో తోటి స్నేహితులందరూ కలిసి రూ.46,000 నగదుతో పాటు 25 కిలోల బియ్యం సంచిని అందజేసి మా ప్రగాఢ సానుభూతిని తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో రామరాజు,రమేష్,రణధీర్ , వేణు,కృష్ణ,సిద్దయ్య,సక్రు, సాంబయ్య,ఆదిరెడ్డి,ప్రసాద్,వెంకన్న తదితర తోటి మిత్రులు పాల్గొన్నారు.జాడీ యుగంధర్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించినారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ



**పాలకుర్తి, ఆగస్టు 03 (జనంసాక్షి)** ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను గ్రామ సర్పంచు పసులాది యాకస్వామి విద్యార్థులకు పంపిణీ చేశారు. సోమవారం మండలంలోని తొర్రూరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రెండు జతల దుస్తులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 45 మంది విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ, కమలాకర్రెడ్డి, భాస్కర్, విజయలక్ష్మీ, శ్యామల ప్రసన్న, ఉపసర్పంచు కిరన్, వార్డు సభ్యులు సయ్యద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ముర్రుపాలు బిడ్డకు ఆర్యోగ్యం



**మహదేవపూర్: ఆగస్టు 3 జనంసాక్షి ):** తల్లిముర్రుపాలు బిడ్డకు ఆర్యోగ్యం మనిబిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పాటించాలని సిడిపిఓ అన్నారు. మహదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సిడిపిఓ అయితరాధిక ఆధ్వర్యంలో సోమవారం రోజున సూరారంసెక్టార్ లోని బొమ్మపూర్1 అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ అయిత రాధిక మాట్లాడుతూ. బిడ్డపుట్టిన వెంటనే తల్లిమురుపాలు పట్టించాలని, ఇవిబిడ్డకు తల్లి అందించే మొదటి గొప్ప కానుకగా అభివర్ణించారు. ముర్రు పాలుపంటించడం ద్వారా బిడ్డకి రోగనిరోధక శక్తి పెరుగుతుందని దీని ద్వారా పిల్లలుఆరోగ్యంగా ఉంటారని చెప్పడం జరిగింది. బిడ్డపుట్టినప్పటి నుండి ఆరునెలల వయస్సు వచ్చేవరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని వేరే ఇతర ఆహార పదార్థాలు కానీ, నీళ్లుకానీ ఇవ్వకూడదని ఆరు నెల వరకుఇచ్చే పాలల్లోబిడ్డకు సరిపడానీరు, పోషకాలు అన్ని ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఆరునెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటుగా అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని, పిల్లలకి అన్ని రకాల ఆహార పదార్థాలు తినిపించాలని, అనుబంధ ఆహారంతో పాటుగా బిడ్డకి రెండు సంవత్సరంల వయస్సు వచ్చేవరకు ఆహార పదార్థాలతో పాటుగా తల్లిపాలు కూడా కచ్చితంగా కొనసాగించాలని చెప్పడం జరిగింది. ఆనంతరం అన్నప్రాసన కార్యక్రమాన్ని సర్పంచ్ సిడిపిఓ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోమ్మపూర్ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి, సూపర్వైజర్ రమాదేవి , పోషణ అభియాన్ బిసి స్వప్న, ఏఎన్ఎం సుశీల ,అంగన్వాడీ టీచర్ శ్రీలత,ఆశ శైలజ ఆయా లక్ష్మీ గర్భవతులు, బాలింతలు, పాల్గొన్నారు.

# భోస్ర గ్రామానికి 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

- ఏడాది క్రితమే మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కడ...?
- గ్రామ సర్పంచ్ జి. సుభాష్ డిమాండ్



**బజార్హత్నూర్ ( జనం సాక్షి):-** మండలంలోని భోస్ర గ్రామానికి ఏడాది క్రితమే మంజూరైన 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇప్పటికీ ఏర్పాటు చేయకపోవడంతో, గ్రామ ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భోస్ర గ్రామ సర్పంచ్ జి. సుభాష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పలుమార్లు విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లినా, "కాంట్రాక్టర్ లేరు" అనే కారణంతో పనులు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. అలాగే లైన్‌మన్‌కు పలుమార్లు సమాచారం ఇచ్చినా సరైన స్పందన లేకపోవడంతో గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. గ్రామస్థులు, రైతుల నుంచి పలు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో, ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులపై వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని సర్పంచ్ కోరారు. భోస్ర గ్రామానికి మంజూరైన 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్షణమే ఏర్పాటు చేసి, గ్రామ ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని భోస్ర గ్రామ సర్పంచ్ జి. సుభాష్ ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేసి... భోస్ర గ్రామ ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

# పెద్దవంగర ప్రెస్ క్లబ్‌లో వర్గ పోరు



పెద్దవంగర ఆగష్టు 01(జనం సాక్షి ) మండల ప్రెస్ క్లబ్‌లో వర్గ పోరు అనేది సాధారణం అయిపోయిందని పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి, సీనియర్ జర్నలిస్ట్ బాలాజీ నాయక్ తమ ఆవేదనను వ్యక్త పరిచారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ వర్గపోరు అనేది ఎన్నికల సమయంలో మరియు నూతన కార్యవర్గాల ఎన్నికల ప్రక్రియలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ముఖ్యంగా పెద్దవంగర ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల సంఘాల్లో ఈ విధమైన పోటీ వాతావరణం తరచూ వార్తల్లో నిలువడం బాధాకరం. ఈ నూతన ప్రెస్ క్లబ్ ఎన్నికలు, అంతర్గత పోరాటాల వల్ల జర్నలిస్టుల ఆరోగ్యం, ఇళ్ల స్థలాలు, ఉపాధి రక్షణ వంటి ముఖ్యమైన సమస్యలు పక్కన పడిపోయి,జర్నలిస్టుల సంక్షేమం దెబ్బతింటున్నాయని వారు ఆవేదనను వ్యక్తపారిచారు. ఈ విధమైన వర్గ పోరును నివారించడానికి సీనియర్ జర్నలిస్టుల నేతృత్వంలో సంప్రదింపులు జరపడం లేదా ఏకగ్రీవ కార్యవర్గాలను ఎన్నుకోవడం వంటి ప్రయత్నాలు కూడా కొన్నిసార్లు జరిగాయి అయినా కొందరి స్వార్థ ప్రయోనాలవల్ల జర్నలిజానికి చెడ్డ పేరు వస్తుందని వారు తెలుసుకోలేకపోతున్నారు. మేము సీనియర్లని చెప్పుకునే వాళ్ళకి గడిచిన పది సంవత్సరాలుగా ఏం సాధించారని మేము అడుగుతున్నాం, కనిసం సీనియర్లమని చెప్పుకునే జర్నలిస్టులు ప్రభుత్వం ద్వారా ఏమైనా సంక్షేమం పొద్దారా ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోని నడుచుకోవాలని హితహు పలికారు. ఎప్పటికైనా మారాలి కలిసి పనిచేసుకోవాలి, వర్గాపోరుతో సాధించింది ఏమి ఉండదు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు మనపై కాస్తంతా ఉన్న మంచితనం కూడా పోగొట్టుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు రాజు, వేణు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి 50,116 విరాళం



**చిట్యాల, ఆగస్టు 03( జనం సాక్షి):** మండలంలోని నవాబుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి బిళ్ళ భగవాన్ రెడ్డి, రేఖ దంపతులు సోమవారం రూ. 50,116 విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన శివాలయం పునర్నిర్మాణం కోసం గ్రామస్తులు, దాతలు ఉదారంగా విరాళాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణ పనులు భక్తుల సహకారంతో కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందల రాఘవ రెడ్డి, బిళ్ళ సత్యనారాయణ రెడ్డి, సర్వ శరత్, కొక్కుల సారంగం, వలబోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ పాఠశాలలో గోరింటాకు సంబరాలు



**తొర్రూరు, ఆగస్టు, 3 (జనం సాక్షి):** డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో గోరింటాకు సంబరాలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో వచ్చి గోరింటాకుతో చేతులను అందమైన అలంకరణలుగా అద్ది ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు సాంప్రదాయం నృత్యాలను ప్రదర్శించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ ఆషాడ మాస గోరింటాకు వేడుకలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గుర్తుచేసే ప్రత్యేక పండుగ అని అన్నారు. ఆషాడమాసంలో వచ్చే గోరింటాకు చేతికి పెట్టుకోవడం వలన శరీరంలోని వేడి తగ్గుతుందని, మన సాంప్రదాయంలో ఇది అత్యంత ముఖ్యమైన ఆచారమని అన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఆనందంగా మంచి సంస్కారం కలిగిన పౌరుడిగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీలత,ప్రిన్సిపాల్స్ వేణుమాధవ్, బండి నాగరాజు,వైస్ ప్రిన్సిపాల్ వెలిశాల రాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసరావుకు మాతృవియోగం

## పరామర్శించిన ఎర్రబెల్లి, తక్కెల్లపల్లి



**పాలకుర్తి, ఆగస్టు 03 (జనంసాక్షి)** మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు మాతృమూర్తి పుస్కూరి ప్రమీల సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఎమ్మెల్సీ తక్కెల్లపల్లి రవీందర్ రావులు వేర్వేరుగా భౌతిక దేహాన్ని సందర్శించి. నివాళులు అర్పించి. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ శ్రీనివాసరావు కుటుంబానికి అండగా ఉంటానన్నారు. అనంతరం జరిగిన అంతమ యాత్రలో ఆయన పాల్గొన్నారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసునూరి నవీన్, నల్ల నాగిరెడ్డి, వీరమనేని తిమ్మారావు, కమ్మగాని నాగన్న, గాదపాక కిరణ్. కమ్మ గాని సుధాకర్. సలేంద్ర సోమన్న, వీరమనేని హన్మంతరావు, కత్తి దస్తగిరి, దాసరి మధు, మామిండ్ల శోభన్, కామారపు సునీల్. కాటబత్తిని రమేష్. వీరమనేని సోమేశ్వరరావు. రాపాక అశోక్. మారం శ్రీనివాస్. గాంధీ నాయక్. రామచంద్రయ్య శర్మ. మంగళంపల్లి శ్రీనివాస్. కారుపోతులు వేణు, కలింగరావు, సర్పంచులు కిరణ్. యాకస్వామి, పోశాల వెంకన్న, మహేందర్ నాయక్. మాజీ సర్పంచు బాలూరాయక్, జిల్లా. మండల. గ్రామస్థాయి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు విత్తనాలు పురుగు మందులు ఎమ్మార్పీ ని మించి విక్రయించరాదు

## మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్

**నడికుడ ఆగస్టు 3 (జనం సాక్షి) :** నడి కూడ మండలంలోని ఎరువులు విత్తనాలు పురుగు మందుల డీలర్లు ఎమ్మార్పీ ధరను మించి విక్రయించరాదు అని మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ అన్నారు సోమవారంనడికూడ రైతువేదికలో మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ ఆధ్వర్యంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు కీలక సూచనలు చేశారు.రైతులకు ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ఉత్పత్తులనే విక్రయించాలని సూచించారు.లైసెన్స్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, గడువు ముగిసిన లేదా నాసిరకం ఉత్పత్తులను విక్రయించరాదని హెచ్చరించారు. దుకాణాల్లో ధరల జాబితాను ప్రదర్శించి, ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల నిల్వలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.రైతులకు అవసరమైన ఉత్పత్తులను అందుబాటులో ఉంచి, కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం లేదా ఒక ఉత్పత్తి కొనుగోలుకు మరో ఉత్పత్తిని బలవంతంగా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడరాదని



సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తారని, నిబంధనలు ఉల్లంఘించిన డీలర్లపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు, విత్తనాల చట్టం మరియు పురుగుమందుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నడికుడ మండలంలోని డీలర్లు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు ఫార్మాటివ్ పరీక్షా నోటు పుస్తకాలు, జామెట్రీ బాక్స్ లు పంపిణీ

**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 03 (జనం సాక్షి):**ఏవివి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన ఫార్మాటివ్ పరీక్షా నోటు పుస్తకాలు, జామెట్రీ బాక్స్ లు, పరీక్షా ప్యాడ్ లు మరియు స్కూల్ బ్యాగ్ లను సుకన్య సుమంత్ వారి మిత్ర బృందం యమ్. సృజన, రీసెర్చ్ అసోసియేట్, బెంగళూరు, వి. చలపతి, గోపి అజీర్, ప్రత్యూష మరియు సంతోషిని,అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న వీరందరూ కలిసి విద్యార్థులకు అవసరమైన అరవై వేల రూపాయల విలువైన ఫార్మాటివ్ పరీక్షా నోటు పుస్తకాలు, జామెట్రీ బాక్స్ లు, పరీక్షా ప్యాడ్ లు మరియు స్కూల్ బ్యాగ్ లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భుజేందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్వేత, ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి, నవీన్, భాగ్యలక్ష్మి, వీరేశలింగం, మహేంద్ర నాథ్, నర్సింహారెడ్డి, శైలజ, అనూష, రమాదేవి, రమేష్ బాబు, శ్రీకాంత్, పిఇటి రాజశేఖర్,



రాజేశ్వరి, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల పక్షాన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# యువత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాకారం

## జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** యువత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యం సాకారం అవుతుందని జిల్లా రెవెన్యూ అధికారివసంత కుమారి అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మై భారత్ భూపాలపల్లి జిల్లా కేంద్రం ఆధ్వర్యంలో 2026-27 వార్షిక కార్యాచరణ ప్రణాళికపై జిల్లా యువజన సంక్షేమ శాఖ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వసంత కుమారి హాజరయ్యారు.కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రూపొందించిన ఈ ప్రణాళిక ద్వారా జిల్లావ్యాప్తంగా యువజన సంఘాలను బలోపేతం చేయడంతో పాటు యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించనున్నట్లు ఆమె తెలిపారు. పాన్ ఇండియా పాదయాత్రలు, యూత్ క్లబ్ డెవలప్ మెంట్ క్యాంపెయిన్స్, గ్రామ, బ్లాక్ స్థాయిల్లో యూత్ క్లబ్ ల డిజిటల్ రిజిస్ట్రేషన్, నూతన నాయకత్వ శిక్షణ కార్యక్రమాలు చేపడతామన్నారు. నషా ముక్త్ భారత్ నినాదంతో గ్రామాలు, వార్డులలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, 7 రోజుల జాతీయ స్థాయి క్యాంపులు, ఏటా 25 ముఖ్యమైన దినోత్సవాల నిర్వహణ, సుపరిపాలనా దినోత్సవం సందర్భంగా కేంద్ర పథకాలపై వర్క్ షాప్ లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్లస్టర్, జిల్లా స్థాయి క్రీడలు, క్రియాశీలక



యూత్ క్లబ్ లకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, 5 రోజుల ఇంటర్ స్టేట్ అవగాహన కార్యక్రమాలు, రెండు వారాల రక్తదానం, పారిశుధ్యం, మొక్కల పెంపకం సేవా కార్యక్రమాలు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు కూడా ఉంటాయని వివరించారు. జిల్లాలోని యువత, యూత్ క్లబ్ ల ప్రతినిధులు మై భారత్ పోర్టల్ లో నమోదు చేసుకుని వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు భూక్య సంజీవ్, చిర్రా రఘు, రాజేందర్, మధుసూదన్, ఎం. మల్లయ్య, బి. నాగరాజు, బి. సురేందర్, కె. సుకీర్తి, జి. రాజయ్య, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవ సంబరాలు

**ఏటూరునాగారం,జూలై03(జనంసాక్షి).** మండల,కేంద్రంలోని గ్రామపంచా యతీ పరిధిలోని ఆకుల వారి ఘనపురం అంగన్వాడి సెంటర్ 2వ లో తల్లిపాల వారోత్సవాల నిర్వహించారు ఈ సందర్భంగా ఏటూరునాగారం సిడిపిఓ సీతారాములు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు తప్పకుండా పట్టించాలని తల్లిపాలు బిడ్డలకు రక్షణగా ఉంటాయని తల్లిపాల వలన బిడ్డకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా చూస్తుందని అన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు పట్టించాలని, తర్వాత బిడ్డకు ఇచ్చే అదనపు ఆహారం తో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు కూడా పట్టించాలని తల్లులను కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనూష,



వసంత, అంగన్వాడీ టీచర్స్ వసంత, సుధ, భవాని తల్లులు మరియు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# తాడిచర్లలో ముమ్మరంగా సాగిన గ్రామసభ

## విద్యుత్ శాఖ అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం



**మల్హర్, ఆగస్టు 03(జనంసాక్షి)**తాడిచర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి అధ్యక్షతన సోమవారం గ్రామాభివృద్ధి ప్రణాళిక (2026-27)పై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీరు, పారిశుధ్యం, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణ, సీసీ రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాల ఏర్పాటుపై చర్చించారు. 'జలసిరి'లో భాగంగా ఇంగుడు గుంతలు, బోర్ వెల్ రీఛార్జ్ పిట్స్ నిర్మాణాలపై కార్యాచరణ రూపొందించారు.వర్షాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. కాగా, ఈ కీలక సమావేశానికి విద్యుత్ అధికారులు డుమ్మా కొట్టడంపై సభలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. కార్యక్రమంలో ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**మహా ముత్తారం ఆగస్టు 03 (జనం సాక్షి)** తల్లిపాల వారోత్సవాలలో తల్లులకు చెప్పిన తగు సూచనలు పాటించాలని అంగన్వాడీ సూపర్వైజర్ నాగరాణి తెలిపారు. సోమవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టించాలని తెలిపారు. కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలని సూచించారు. ఆరు నెలల తర్వాత నుంచి అనుబంధ పోషకాహారం మొదలు పెట్టవచ్చని అప్పటినుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు తాగించాలని తల్లులకు గర్భవతులకు తగు సూచనలు చేస్తూ వివరించారు. గ్రామస్తులు అంగన్వాడి కేంద్రాలను ప్రోత్సహిస్తూ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని వారు కోరారు. చిన్నారుల పట్ల అంగన్వాడీ టీచర్లు ఆయాలు నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# కాలువ పక్కన దారిని ఆక్రమించారని రైతుల ఆందోళన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**చిట్యాల మండలం బాపుసింగ్ పల్లి గ్రామంలో కాలువ పక్కన ఉన్న రైతుల దారిని కొందరు ఆక్రమించారని రైతులు కామిడి సుధాకర్ రెడ్డి, అజ్మీర రాం నాయక్, మేరుగు సదానందం, చిన్నాల శ్రీనివాస్, పసుపుల జితేందర్ తదితరులు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అధికారులు కాలువ పనులు సగంలో వదిలేయడంతో పంట భూములకు వెళ్లే దారి లేకుండా పోయిందని తెలిపారు. కొంతమంది ఆక్రమించడంతో నల్లు మండయ్య, పాదం అశోక్, సులుపాల రవీందర్, ఫుల్లూరి నారాయణరావు తదితర రైతులు పొలాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాలువ కోసం పరిహారం పొందిన రైతులు కాలువ వెంట దారి లేకుండా చేసి, ఇతర రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. వర్షం వస్తే బండి, ట్రాక్టర్ తీసుకెళ్లేందుకు కూడా మార్గం లేదని, వెంటనే ఆక్రమణలు తొలగించి కాలువతో పాటు దారిని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.

## పని వేళల్లోనే అంగన్వాడి కేంద్రానికి తాళం.. అధికారుల -పర్యవేక్షణ ఎక్కడ..?

### చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందని సేవలు

**పెద్దవంగర, ఆగస్టు 03 (జనం సాక్షి )** మండలంలోని ఓ అంగన్వాడి కేంద్రంలో విధి నిర్వహణ సమయంలోనే కేంద్రానికి తాళం వేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని వేళల్లో కేంద్రం తెరిచి ఉండి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందించాల్సి ఉండగా, కేంద్రం తరచూ మూసి ఉండటం స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. కేంద్రం ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూసేస్తారో తెలియని పరిస్థితి నెలకొన్నదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రీ-స్కూల్ విద్య, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సంబంధిత సేవలు సక్రమంగా అందడం లేదని వారు అంటున్నారు. బాధ్యత వహించాల్సిన సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రభుత్వ లక్ష్యాలు నీరుగారుతున్నాయని విమర్శిస్తున్నారు. ఇప్పటివరకు సంబంధిత అధికారులు కేంద్రాన్ని తనిఖీ చేశారా? విధులకు గైర్హాజరవుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రజల కోసం ఏర్పాటు చేసిన



అంగన్వాడి కేంద్రం తాళం వేసి ఉండడం వెనుక కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.దీనిపై సిడిపిఓ రేష్మన్ ను వివరణ కోరగా బొమ్మకల్ 2 వ అంగన్వాడి కేంద్రం 3:00 గంటలకే తాళం వేయడం అనేది మా దృష్టికి వచ్చింది. పరిశీలించి అంగన్వాడి టీచర్, ఆయాలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం.

## శ్రీ చైతన్య స్కూల్‌లో మిషన్ హరితోదయ

### ముఖ్య అతిథిగా హాజరైన సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్



**మహబూబాబాద్, ఆగస్టు 03(జనం సాక్షి):** శ్రీ చైతన్య స్కూల్‌లో ప్రతినెలా నిర్వహిస్తున్న స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఈ నెల మిషన్ హరితోదయ అనే పేరుతో పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీ, వక్తృత్వ పోటీ, సింగింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్యాల అగ్రికల్చర్ యూనివర్సిటీ హెడ్ సైంటిస్ట్ డాక్టర్ ఎ.ప్రశాంత్ కుమార్ హాజరై మొక్కలు నాటి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, హరితోదయ ప్రాముఖ్యతను మరియు ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో ఎల్-నినో ప్రభావం నుండి ఎలా బయటపడాలో, రైతులు ఏ పంటలు సాగు చేస్తే మేలు అనే విషయాన్ని వ్యవసాయ కుటుంబ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని వివరించారు. అలాగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని, మొక్కలు మన జాతికి చేసే మేలు గురించి, పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల సిబ్బందిని తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాధుర్,స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ అకాడమీ కోఆర్డినేటర్ కృష్ణారావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ విద్యాసాగర్ , సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం , ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు ప్రవల్లిక , షహనాజ్ , సిసిఏ ఇంచార్జ్ కుమారస్వామి, ఏ ఓ సుధాకర్ మరియు పిఈటీలు యాకయ్య, రాకేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి



**గోవిందరావుపేట ఆగస్టు03( జనం సాక్షి)** గోవిందరావుపేట మండల కేంద్రంలో సోముల గడ్డ క్రాస్ సమీపంలో ఆదివారం సాయంత్రం 6 గంటల సమయాన బస్సు స్కూటీనీ ఢీకొనగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గోవిందరావుపేట గ్రామానికి చెందిన వ్యక్తి మృతి. గోవిందా పేట మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి నివాసము ఉంటున్న నందిని కిరాణం యజమాని యాదగిరి గౌడ్స్ తీవ్ర గాయాలు కాగా,చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 1 గంటలకు మరణించినాడు.యాదగిరి స్వస్థలం నర్సంపేట రెండు సంవత్సరాల క్రితం నుండి గోవిందరావుపేటకు బతుకు తెరువు కోసం వచ్చి, కరెంట్ సబ్ స్టేషన్ పక్కన కిరాణా వ్యాపారం చేస్తున్నాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతని మరణంతో కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

## శిశువు ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేష్టం

### డీఎం అండ్ హెచ్ఓ డా. మధుసూదన్..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** శిశువు ఆరోగ్యకరమైన జీవితానికి తల్లిపాలే తొలి అడుగు అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్ అన్నారు. సోమవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఈ నెల1 నుండి 7 వరకు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు, వివిధ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం, పీహెచ్ సీ, సీహెచ్ సీ పరిధిలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యం, ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. తల్లిపాలు శిశువుకు అన్ని పోషకాలను అందించడమే కాకుండా ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయని అన్నారు. తల్లిపాల్లోని సహజసిద్ధ యాంటీబాడీల వల్ల శిశువులో రోగనిరోధక శక్తి పెరిగి వైరస్‌లు, బ్యాక్టీరియాలతో పోరాడే శక్తి లభిస్తుందని తెలిపారు. పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ద్వారా భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్ర ప్రసాద్, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. సురేందర్, గైనకాలజీ విభాగాధిపతి డా. కవిత, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, ప్రోగ్రాం అధికారి డా. నాగరాణి, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, బాలింతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**రేగొండ ఆగస్టు 03( జనం సాక్షి):** విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలంలోని లింగాల ఎంజేపీ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఆహార నాణ్యత,పరిశుభ్రత తదితర అంశాలను తెలుసుకున్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు.తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రోజువారీ మెనూ గురించి అడిగి తెలుసుకుంటూ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు,విద్యా ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకుని,విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు,ఎమ్మార్వో శ్వేతా రావు పాఠశాల ఉపాధ్యాయులు, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,పి.ఎ.సి.ఎస్ చైర్మన్ విజన్ రావు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ జడ్పిటిసి



**చిట్యాల, ఆగస్టు 03( జనం సాక్షి):** మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు చిలుమల రమణాచారి, చిలుమల రాజమొగిలి తండ్రి కీ.శే చిలుమల శేఖరయ్య దశదిన కర్మలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన చిట్యాల మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షులు అల్లం రవీందర్ , మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ యాదవ్ అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు రాజిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, మాజీ సర్పంచ్ భైరం భద్రయ్య, నాయకులు పాండ్రాల వీరస్వామి, చేరి రవీందర్, జెట్టి కుమార్, లందే శివాజీ, నల్ల దేవేందర్ రెడ్డి, అల్లం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయం ఎదుట బీజేపీ శ్రేణుల ధర్నా




**పాలకుర్తి, ఆగస్టు 03(జనంసాక్షి)** వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ ను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట మండల బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దొంగరి మహేందర్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోలార్, విద్యుత్ థర్మల్ విద్యుత్ లను ప్రోత్సహిస్తూ సబ్సిడీలను అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి కనీసం ఆరుగంటల విద్యుత్ ను కూడా అందించలేని పరిస్థితి నెలకొందని అన్నారు. గ్రామాల్లో ఇప్పుడిప్పుడే రైతులు నాట్లు వేస్తున్నారని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. అనంతరం ఏఈ రణధీర్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారం రవికుమార్, కమ్మగాని శ్రీకాంత్, సమ్మయ్య చారీ, దేవరాజు, పబ్బా సంతోష్, సునీల్, చందూ నాయక్ పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రూపకల్పనలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



**ములుగు ప్రతినిధి,ఆగస్టు 03(జనంసాక్షి).**ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం--2026లో భాగంగా చేపడుతున్న ఓటరు జాబితా రూపకల్పనలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా, తప్పిదాలకు తావులేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో అన్ని వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయడంతో పాటు బీఎల్‌వోల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు.శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, గుర్తించలేని వారు, మరణించిన వారి జాబితాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, మారిన ఓటర్ల జాబితాపై బీఎల్‌ఏల సంతకాలు తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే వారందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వీవీఐపీలు, వీఐపీల ఓటరు మ్యాపింగ్‌ను సహాయ ఎన్నికల నమోదు అధికారులు స్వయంగా పరిశీలించి ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై యువతకు విస్తృత అవగాహన కల్పించాలి

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమిష్టి కృషి అవసరం




ములుగు ప్రతినిధి,ఆగస్టు 03 (జనంసాక్షి).మత్తు పదార్థాల వల్ల సమాజంలో అనేక దుష్పరిణామాలు చోటుచేసుకుంటున్నందున వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, మత్తు పదార్థాలపై యువతకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ డ్రగ్స్‌పై అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్‌లో సహజసిద్ధమైన మత్తు పదార్థాలు, సింథటిక్ డ్రగ్స్ అనే రెండు రకాల మత్తు పదార్థాలు అక్రమంగా అందుబాటులో ఉన్నాయని, వాటి తయారీ, రవాణా, విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

చట్టాలపై అవగాహన లేకపోయినా ఎవరైనా రైతులు గంజాయి సాగు చేస్తే రైతుబంధు సాయం నిలిపివేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువత, ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు అత్యుత్సాహం ప్రదర్శించాలనే ఉద్దేశంతో మత్తు పదార్థాలను సేవిస్తూ తమ బంగారు భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం ఈగల్ ప్రత్యేక బృందాల ద్వారా గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తుల ప్రవర్తన భిన్నంగా ఉంటుందని, అలాంటి పరిస్థితులను ఉపాధ్యాయులు, అధికారులు గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. యువత తాత్కాలికంగా శరీర ఆకృతిని పెంపొందించుకోవడం కోసం స్టెరాయిడ్స్‌కు అలవాటు పడటం వారి జీవితంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు.డి-అడిక్షన్ కేంద్రాల ద్వారా మత్తు పదార్థాలకు బానిసైన వారికి చికిత్స అందించి వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.తెలిసి తెలియక గంజాయి సేవించే వ్యక్తులతో కలిసి తిరిగినా, రవాణా చేసే సమయంలో వారితో ఉన్న చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టాలపై అవగాహన లేక చాలామంది సహాయం చేస్తున్నారని, సహకరించిన వారిపై కూడా సమాన శిక్షలు అమలవుతాయని స్పష్టం చేశారు.మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా 8712671111 కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

పాఠశాలలు, వసతి గృహాలు, విద్యార్థులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, నార్కోటిక్ డీఎస్పీ రమేష్, ఎస్డీటి ప్రతాప్, జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వసతి గృహాల నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయండి సారూ

## ఇబ్రహీంపల్లి నిరుపేద మహిళల విన్నపం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళలు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయండి సారూ.. అంటూ జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఇబ్రహీంపల్లికి చెందిన మంతెన పద్మ, సుశీల, లక్ష్మి, వడ్లకొండ అనసూయ, లక్ష్మి, స్వప్న తదితర మహిళలు మాట్లాడుతూ తాము రోజు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమ ఇండ్లు సరిగా లేక, ఎప్పుడు కూలుతాయోనని, నిద్ర లేని రాత్రులు గడుపుతున్నామని, గత 3 సంవత్సరాలుగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఇంతవరకు ఇండ్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబును, గ్రామ, మండల అధికారులను కలిసి తమ పరిస్థితిని వివరించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని వారు వేడుకున్నారు.

# సర్వాపూర్ లో తల్లిపాల వారోత్సవాలు



**నడి కూడ ఆగస్టు 3 (జనం సాక్షి) :** నడికుడ మండలం సర్వాపూర్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భోగి శ్రీలత అంగన్వాడి సూపర్వైజర్ హేమలత పాల్గొన్నారు గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు తల్లిపాల వారోత్సవాలపై వివరించారు ప్రసవించిన తల్లుల ముర్రు పాలు పుట్టిన పిల్లలకు ఎంతో ఆరోగ్యకరమని అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలో అందించే ఆహారం పౌష్టిక ఆహారమని బాలింతలు గర్భిణీలు పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో అందించే ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆయాలు ఆశ వర్కర్లుగ్రామానికి చెందిన బాలింతలు గర్భిణీలు అంగన్వాడీ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# తన సొంత భూమి లోకి వెళ్లకుండా దారి మూసిన వారిపై ఫిర్యాదు

## న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన బాధితుడు



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 03 ( జనం సాక్షి ) :**మండలంలోని తాటికొండలో తన సొంత వ్యవసా య భూమిలోకి వెళ్లకుండా దారి మూసివేసిన తన అన్న పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితులు చల్లా వీణాదేవి - సంపత్ రెడ్డిలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా బాధితులు చల్లా వీణాదేవి - సంపత్ రెడ్డి మాట్లాడుతూ సర్వేనెంబర్ 36, 37, 1017 భూముల మధ్య నుండి ప్రభుత్వ నక్ష బాట నుండి తన సొంత భూమిలోకి వెళ్లే దారిని తన అన్న అక్రమంగా కనీలు పాతి ఫినిషింగ్ వైర్ కట్టి మన సొంత భూమిలోకి వెళ్లకుండా దారిని మూసి వేశాడని అన్నారు. గతంలో కూడా ఈ విషయమై ప్రజావాణిలో, రెవెన్యూ కార్యాలయంలో జరిగిం దని పెద్దమనుషుల సమక్షంలో ఎవరి భూమికి వారు హద్దులుపెట్టుకున్నామని తెలిపారు. తాను లేనిది చూచి తన సొంత వ్యవసాయ భూమిలోకి వెళ్ల కుండా బాటను మూసి వేశాడని తమకు న్యాయం చేసి దారిని ఇప్పించాలని పోలీసులను కోరడం జరిగిందన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తాం



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 03 ( జనం సాక్షి ) :**గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని తాటి కొండ సర్పంచ్ మారపాక సుజన శ్రీనివాస్, జిట్ట గూడెం సర్పంచ్ బానోత్ బాలు, కొత్త పెల్లి సర్పంచ్ ముక్కెర సరూప రవియాదవ్ అన్నారు.మండలం లోని తాటికొండ జిట్టగూడం కొత్తపెల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారాని కి కృషి చేస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ లు ఎడమ కట్టమల్లు, లునావత్ రజిత రవీందర్, గోవింద్ ఇసాక్, గ్రామపంచాయతీ కార్యదర్శి లు రాజేందర్, స్వప్న రాధాకృష్ణ, ఏఈఓ శ్రావణి, వార్డు సభ్యులు అంగ న్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు కృషితోనే డేంజర్ జోన్ ఇళ్ల సేకరణ

## దళారుల మాటలు నమ్మవద్దు ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్



**మల్హర్,ఆగస్టు03(జనంసాక్షి)** 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తాడిచెర్ల ఓసిపి మైనింగ్ ప్రభావిత డేంజర్ జోన్ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారని భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు దండు రమేష్, తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి తెలిపారు. సోమవారం తాడిచర్ల డేంజర్ జోన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో దశాబ్ద కాలంగా నివాస గృహాల సేకరణ విషయంలో ప్రజలు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక, ఈ ఏడాది ఫిబ్రవరి 23న మంత్రి శ్రీధర్ బాబు తాడిచెర్ల బాధితులు సుమారు 50 మందిని హైదరాబాద్ పిలిపించి, సచివాలయంలో జెన్కో ఉన్నతాధికారులతో హై లెవెల్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారన్నారు. కేవలం ఈ పటిష్టమైన రాజకీయ ప్రక్రియ ద్వారానే నిధుల విడుదల సాధ్యమైందని స్పష్టం చేశారు. కొందరు స్వార్థపరులు మేము కోర్టులో కేసులు వేస్తేనే ఈ ప్రక్రియ ప్రారంభమైంది అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఆ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని వారు తేదీల ఆధారాలతో ఖండించారు. జెన్కో సంస్థ జిల్లా కలెక్టర్ ఖాతాలో రూ. 261 కోట్లు డిపాజిట్ చేసిన తేదీ 26.05.2026 కాగా, అధికారులు సర్వే ప్రారంభించిన తేదీ 17.07.2026 అని గుర్తు చేశారు. వ్యతిరేక వర్గాలు ప్రచారం చేసుకుంటున్న కోర్టు జడ్జిమెంట్ అసలు రాకముందే, ఆ తీర్పు కంటే రెండు నెలల ముందే నిధులు డిపాజిట్ అయ్యి, రెండు వారాల ముందే సర్వే ప్రారంభమైందని వివరించారు. కాబట్టి ఇందులో కోర్టు ప్రమేయం ఏమీ లేదన్నారు. దళారుల పట్ల నిర్వాసితులు అప్రమత్తంగా ఉండాలని భూ నిర్వాసితుల కమిటీ పక్షాన పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయపు క్రెడిట్ ఎవరికి దక్కుతుందో తాడిచెర్ల ప్రజలే చెప్పాలన్నారు. స్థానిక నిర్వాసితులందరికీ ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని, ఎవరూ కూడా అధైర్య పడి, అనవసరపు అబద్ధపు ప్రచారాలను నమ్మి అయోమయానికి గురి కావద్దని వారు స్పష్టం చేశారు. బాధితులందరికీ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, దస్సపునేని సురేష్ రావు, కేసారపు చంద్రయ్య, రామిడి గట్టయ్య, ఆర్ని సత్యనారాయణ, ఇందారపు సిద్ధు నిర్వాసితులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాధితుడికి ఆర్థిక చేయూత



**మంగపేట ఆగస్టు 03(జనంసాక్షి)** మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఏంపెల్లి వీరస్వామి తండ్రి పెద్ద సమ్మయ్య కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతుండ సోమవారం కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం బాధితుడు పెద్ద సమ్మయ్యకు పార్టీ పరంగా రూ. 7500ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, సీనియర్ నాయకులు పూజారి సురేందర్, బండ జగన్మోహన్ రెడ్డి, మాసిరెడ్డి వెంకటరెడ్డి, తుడి భగవాన్ రెడ్డి, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ఇన్చార్జ్ బసారికాని నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్- ఆరే రవి



**బచ్చన్నపేట ఆగస్టు 3 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన గాదె పాక సిద్దయ్య (53) అనారోగ్యంతో మృతి చెందగా దహన సంస్కారాల నిమిత్తం గ్రామ సర్పంచ్ ఆరే రవి 5000 రూపాయలు ఇచ్చి తన మానవత్వం చాటుకున్నారు. బంధుమిత్రులు గ్రామ ప్రజలు ఉన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

## నడికూడ తహసిల్దార్కు వినతిపత్రం అందజేసిన భజరంగ్ దళ్ కమిటీ సభ్యులు



**నడి కూడ ఆగస్టు 3 (జనం సాక్షి) :** నడికూడ గ్రామ శివారులో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ స్థలంలో ఇతర మతస్తుల అక్రమ కట్టడాలు నిలిపివేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భజరంగ్ దళ్ కమిటీ సభ్యులు తహసిల్దార్కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగతంలో ఎంతో కాలంగా నడికూడ శివారులోగల కొండ ప్రాంతంలో మతపరమైన కట్టడాలు మొదలు పెట్టారు. ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోని కారణంగా, ఆయా అక్రమణ మరింతగా పెరిగి ఒక 6 ఎకరాల ప్రభుత్వ స్థలం అక్రమనకు గురి అవుతున్నదని ఈ విషయం గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి మార్పు చర్యలు తీసుకోలేదు కావున గ్రామస్తులు ఇతర గ్రామాల ప్రజలతో కలిసి హిందూ సంఘాల వారిని సంప్రదించడం జరిగింది ఈనెల 1వ తేదీ నుండి మూడవ తేదీ రోజున ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర బజరంగ్దళ్ కమిటీ సభ్యులు ఇతర కార్యకర్తలతో గ్రామ ప్రజల సమక్షంలో తహసిల్దార్కి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కోటేశ్వర్ హరి మోహన్ మహేష్ రాజేశ్వర్ సతీష్ శివరాములు శ్రీనివాస్ రెడ్డి రమేష్ రఘు సందీప్ మహేందర్ ప్రశాంత్ సురేష్ మొగిలి తదితరులు పాల్గొన్నారు

# ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కాళేశ్వరం , ఆగస్టు 3 , ( జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ఎస్సీ కాలనీలో కొత్తగా మంజూరైన ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి స్థానిక అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహాదేవపూర్ మండల ఎంఈఓ పురుషోత్తం తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను 10 నెలల తాత్కాలిక ప్రాతిపదికన నియమకాలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ కు అర్హత ఇంటర్మీడియట్ ఉండాలని జీతం ఎనిమిది వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఆయాలకు అర్హతగా ఏడవ తరగతి ఉండాలని జీతం ఆరువేల రూపాయలు ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 3 నుంచి 5వ తారీఖు లోపు మహాదేవపూర్ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# వర్షాకాల వ్యాధుల నియంత్రణకు నవంబర్ వరకు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు




**వెంకటాపూర్(రామప్ప),ఆగష్టు3(జనం సాక్షి):-** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అక్టోబర్ నెల వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. సి.హెచ్. శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యాచరణలో భాగంగా సోమవారం వెంకటాపూర్ గ్రామంలోని వడ్డెర కాలనీ, భావు సింగ్పల్లి, వెల్తుర్లపల్లి, అడవి రంగాపూర్ గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు.నాలుగు గ్రామాల్లో 243 మంది ప్రజలకు వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు.వారిలో 8 మందికి జ్వరం ఉండటంతో ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్ట్ (ఆర్డిటి) ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించగా, ఎవరికీ వ్యాధి నిర్ధారణ కాలేదని తెలిపారు. మిగతా వారికి జలుబు మరియు ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలకు తగిన చికిత్స అందించారు.శిబిరాల్లో గుర్తించిన వ్యాధుల ఆధారంగా అవసరమైన ఉచిత మందులు పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.శిబిరాల్లో భాగంగా ఇంటింటికీ ఫీవర్ సర్వే నిర్వహించి జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తించారు. దోమల ఆవాసాలను గుర్తించి నిర్మూలించడంతో పాటు ఇంటి లోపల,పరిసర ప్రాంతాల్లో ప్రతి వారం డ్రై డే నిర్వహించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టాలని ప్రజలకు సూచించారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణ,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ఆరోగ్య అవగాహన కల్పించారు.ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణులు, బాలింత తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత, శిశు పోషణ, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.జ్వరం,దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని డా. సిహెచ్.శ్రీకాంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అక్టోబర్ నెల వరకు మండలంలోని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు, ఫీవర్ సర్వేలు,దోమల నియంత్రణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారులు డాక్టర్ భవ్య, డాక్టర్ చందన ఆరోగ్య కార్యకర్తలు స్వప్న, నిరోషా,శోభారాణి, మోతిలాల్, ఆశా కార్యకర్తలు అన్నపూర్ణ, సంపూర్ణ, కవిత, శోభ, రమ, సబిత మొదలైన వారు పాల్గొన్నారు

# రైతు కుటుంబానికి వ్యవసాయ సహకార సంఘం అండాలి

## మరణించిన రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయలు చెక్కు అందజేత

## రైతుకు అన్ని విధాలుగా అండా - ఎఫ్ఎసిఎస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి




**లక్ష్మణ చందా, ఆగస్టు 3 (జనం సాక్షి)** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున వ్యవసాయ ఋణం తీసుకున్న రైతు శనిగరపు అఖిల్ (పొట్టపెల్లి), గ్రామానికి చెందిన రైతు, అతను మరణించి నందున కుటుంబానికి 2,00,000/- రూపాయలు భీమా చెక్కును సహకార సంఘ చైర్మన్ శ్రీ ఎర్ర రఘునందన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ సింగం వెంకట రాజు అందజేశారు. రైతుల కు సంఘం అన్ని విధాల అండగా ఉంటుందని రైతులు అందరూ విదిగా తమ ఆధార్ వివరాలను సంఘం లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, సాయి ప్రసాద్ సంఘ కార్యదర్శి , వజీర్ పాష, జి. శ్రీనివాస్ రెడ్డి మరియు లక్ష్మణ చందా సర్పంచ్ రాజు బోరిగం సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి, వద్యాల్ సర్పంచ్ పసుపుల నరేష్ , చామనపల్లి సర్పంచ్ సుదర్శన్, తిరుపెల్లి సర్పంచ్ రవి , మల్లాపూర్ సర్పంచ్ భీమేష్ వద్యాల్ తండా సర్పంచ్ రాజేష్ సంఘ సిబ్బంది రమణ, నర్సయ్య, సతీష్, సాయి, రాజేశ్వర్ మరియు వివిధ గ్రామల రైతులు పాల్గొన్నారు.

## అనార్పల్లి వాగులో చిక్కుకున్న అటవీ శాఖ వాహనం

### జేసీబీ సహాయంతో బయటకు తీత




**కెరమెరి, ఆగస్టు3 (జనంసాక్షి)** కెరమెరి మండల ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అంతాపూర్, ఇంద్రానగర్ గ్రామాల్లో ఫీల్డ్ పరిశీలనకు వెళ్లిన అటవీశాఖ సిబ్బంది వాహనం తిరుగు ప్రయాణంలో అనార్పల్లి వాగులో చిక్కుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ ఆధ్వర్యంలో సిబ్బంది అంతాపూర్, ఇంద్రానగర్‌తో పాటు బోరిలాల్గూడ, కరంజివాడ ఫీల్డ్ పరిశీలన అనంతరం కెరమెరికి తిరిగి వెళుతున్న క్రమంలో ఇంద్రానగర్, లేండిగూడా మార్గంతో దూరభారం అధికంగా ఉండనే కారణంతో సమీపంలోని అనార్పల్లి వాగును వాహనంతో వెళ్లేందుకు ప్రయత్నించగా వారి వాహనం నీటి ప్రవాహంలో ఉన్న ఇసుకలో ఇరుక్కుపోయింది. సిబ్బంది ఎంత ప్రయత్నించినా వాహనం బయటకు రాకపోవడంతో చివరికి జేసీబీ సహాయంతో వాహనాన్ని బయటకు తీశారు. ఈ ప్రాంతంలో సరైన రోడ్డు, వంతెన సౌకర్యం లేకపోవడంతో ప్రజలతో పాటు అధికారులు కూడా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత వంతెన,రహదారి నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇది ఒకే వాహనం సమస్య కాదని వంతెనలు,రోడ్లు లేకపోవడం అనే పెద్ద సమస్యకు ఇది ఉదాహరణగా మారింది.

## సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ నూతన ప్రతినిధులకు సన్మానం



**నెన్నెల,ఆగస్టు 3 (జనం సాక్షి )** నూతనంగా సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన గంగారం గ్రామ సర్పంచ్ జాడి రాజ్‌కుమార్‌ను, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన గుమస అనసూయ పోశంను గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు రాస అశోక్, కస్తూరి పోచన్న, రచపల్లి స్వప్న తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రిప్ ఇరిగేషన్‌తో నీటి ఆదా రైతులకు ఉద్యాన శాఖ అవగాహన

### ఉద్యాన శాఖ విస్తరణ అధికారి ఆడెపు శేఖర్



**గుడిహత్నూర్, ఆగస్టు 3:( జనం సాక్షి)** గుడిహత్నూర్ మండలంలోని మన్నూరు, కొలహరి, గుర్జ్ గ్రామాల్లో కూరగాయల సాగు చేస్తున్న రైతుల తోటలను ఉద్యాన శాఖ విస్తరణ అధికారి ఆడెపు శేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంటల నిర్వహణ, తెగుళ్ల నివారణ, నీటి వినియోగం, అధిక దిగుబడుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు అందించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (ఒ+వీగ్రా) కింద "పర్ డ్రాప్ మోర్ క్రాప్" పథకం ద్వారా డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు అందిస్తున్న సబ్సిడీలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, బీసీ, చిన్న మరియు సన్నకారు రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి ఆదాతో పాటు ఎరువుల వినియోగం తగ్గి, దిగుబడులు పెరగడంతో పాటు కలుపు మొక్కల నియంత్రణ కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, గుడిహత్నూర్, ఇచ్చోడ, సిరికొండ మండలాల రైతులు మరిన్ని వివరాల కోసం ఉద్యాన శాఖ విస్తరణ అధికారి ఆడెపు శేఖర్ (9951777993)ను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో దత్తత గిరిజన గ్రామ ప్రజలకు వస్త్రాల పంపిణీ

**ములుగు,ఆగస్టు03,(జనం సాక్షి):-** ములుగులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో,అంతర్గత నాణ్యత హామీ విభాగం (ఐక్యూఏసి) సహకారంతో "కమ్యూనిటీ సర్వీస్ ఇనిషియేటివ్ -- వస్త్రాల పంపిణీ కార్యక్రమం" సోమవారం కళాశాల సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల దత్తత గ్రామమైన బోదరామన్న గద్దకు చెందిన గిరిజన ప్రజలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కె.మల్లేశం మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం,సామాజిక బాధ్యత,మానవతా విలువలను పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. సమాజంలోని నిరుపేదలు, గిరిజనులకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా వ్యవహరించిన డా.ఎస్.కవిత (ఐక్యూఏసి కోఆర్డినేటర్) మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవలోనూ ముందుండాలని, దత్తత గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.బి.బాలయ్య మాట్లాడుతూ సమాజ అభ్యున్నతికి విద్యతో పాటు సేవా దృక్పథం కూడా ఎంతో అవసరమని, విద్యార్థులు తమ సామాజిక బాధ్యతను గుర్తించి ఇటువంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు.అకాడమిక్ కోఆర్డినేటర్ డా.సి.హెచ్. భాస్కర్ మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం,సామాజిక స్పృహను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,



విద్యార్థులు స్వచ్ఛందంగా సేకరించిన నూతన మరియు ఉపయోగించదగిన వస్త్రాలను బోదరామన్న గద్ద గిరిజన గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. లబ్ధిదారులు కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు, విద్యార్థులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు, ఐక్యూఏసీ సభ్యులు మరియు గిరిజన గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, డా.సి.హెచ్.భాస్కర్ . డా.కె.సరిత, డా.బి.శిరీష, డి.రాధిక, డా.ఎం. అనిల్ కుమార్, డా.పి.ఉదయ, డా.పి.విజిత, డా.జె.శంకర్, డా.జె.సోమన్న, టి.శ్రీను, ఎన్. సుమన్,పి.రామ్ చందర్, హెచ్.రమేష్‌లు పాల్గొన్నారు. సమాజ సాధికారతే మా లక్ష్యం సమాజ సేవే మా బాధ్యత అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు ప్రతినిధి,ఆగస్టు 03(జనంసాక్షి).** ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు అందించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 దరఖాస్తులు రాగా, వాటిలో భూ సమస్యలు 11, ఇందిరమ్మ ఇళ్లకు 18, పెన్షన్లకు 26, ఇతర శాఖలకు సంబంధించినవి 12 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. గతవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా కారణాలవల్ల క్రింది స్థాయి కార్యాలయాల్లో సమస్యను పరిష్కరించలేకపోతే, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను



ఫిర్యాదుదారునికి తెలియజేయాలని, పై స్థాయి కార్యాలయంలో ఏ అధికారికి, ఏ విధంగా తమ సమస్యను తెలియజేయాలో క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజావాణి దరఖాస్తులు అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండకూడదని ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నుంచి వచ్చిన దరఖాస్తులను కూడా అధిక ప్రాధాన్యత ఇస్తూ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, ఎస్టీటి ప్రతాప్ అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రవికుమార్




**నిర్మల్ రూరల్,ఆగస్టు3(జనం సాక్షి)** తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం(టిజిసిజిటిఎ)రాష్ట్ర కార్యదర్శిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల(భైంసా)అధ్యాపకులు డాక్టర్, యు.రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ లోని ఫ్యాకల్టీ క్లబ్లో నిర్వహించారు.ఎన్నికల అధికారులు రాజారెడ్డి,సులేమాన్‌లు రవికుమార్‌కు ఎన్నిక నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యక్ష,కార్యదర్శులు రఘునాథ్,కే.రమేష్ రెడ్డి,అధ్యాపకులు డాక్టర్ కె.సూర్య సాగర్,డాక్టర్ ఎం.శంకర్,డాక్టర్ కె.మురళి, రవికుమార్‌ను జి.సుభాష్ తదితరులు అభినందించారు.

## గ్రామ సభలో గ్రామస్తుల వినతి పత్రం



**మహా ముత్తారం ఆగస్టు 3 (జనం సాక్షి)** గ్రామ సభలో గ్రామస్తులంతా వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం మండలంలోనికొర్లకుంట గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించగా పలు సమస్యల అనంతరం ఒక వినతి పత్రాన్ని అందజేశారు. పలు కారణాల చేత పారిశుద్ధ కార్మికులను విధుల నుంచి తొలగించకుండా బొబ్బిలి సారక్క, బొజ్జ లక్ష్మీనారాయణలను విధుల నుంచి తొలగించవద్దని గ్రామ పంచాయతీ కార్యదర్శికి గ్రామ సభలో వినతి పత్రాన్ని అందజేశారు. పలు రకాల సమస్యలను చూపుతూ వారిని తొలగించవద్దని ఇటీవల గ్రామపంచాయతీ పాలకవర్గం చేసిన తీర్మానాన్ని పరిగణలోకి తీసుకోవద్దని గ్రామస్తులు రాతపూర్వకంగా వినతి పత్రాన్ని అందిస్తూ విజ్ఞప్తి చేశారు.

# జైలు బరోను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



**బచ్చన్నపేట ఆగస్టు ( జనం సాక్షి):** ఈనెల ఆగస్టు పదిన జైలు భరోసాను జయప్రదం చేయాలని సిఐటియు జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు అన్నారు. బచ్చన్నపేటలోని స్థానిక డాగ్ బంగ్లా లో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎడబోయిన రవీందర్ రెడ్డి. సిఐటియు మండల కన్వీనర్ అన్నే బోయిన రాజుల అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం ఏఐఏ డబ్ల్యూ యు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు కార్పొరేట్ అనుకూల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించే జైల్ బరో కార్యక్రమంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు వేలాదిగా పాల్గొని తమ హక్కులను రక్షించుకోవాలని కోరారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాద శక్తులకు లొంగిపోయి అమెరికా నుంచి మొక్కజొన్న పత్తి పాలు చేపలు తదితర వ్యవసాయ ఉత్పత్తులను జీరో తారీఫ్ తో దిగుమతి చేసుకునేందుకు అంగీకరించడం దేశ రైతాంగం కార్మిక వర్గం వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తుందని విమర్శించారు.ఇది భారత వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించకు భాగమేనని పేర్కొన్నారు ఈ విధానాలను వెంటనే ఉపసంహరించుకోకపోతే రైతులు కార్మికులు వ్యవసాయ కూలీల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు కార్మికులు దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్సు తీసుకురావడం కార్మిక హక్కులపై దాడి అని అన్నారు. రైతులు కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థల లాభాల కోసమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని దాని ఫలితంగానే నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు గ్రామీణ రైతులు వ్యవసాయ కూలీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 10న తాసిల్దార్ కార్యాలయం ఎదుట భారీ జైల్ బరో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ జైల్ బరో కార్యక్రమాన్ని మండల ప్రజలు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా చందు నాయక్.ఏ కే ఎస్ తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్.తెలంగాణ రైతు సంఘం మండల నాయకుడు బైరవని బలరాములు. సిఐటియు మండల కన్వీనర్ అన్న పోయిన రాజు. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి బైరగోని అంజుమ్.గజ్వేల్ రమేష్.బోడపట్ల బాలరాజు. గౌరు బిక్షపతి.రామగళ్ళ అశోక్.ఎర్ర కనకయ్య. పర్వతం నర్సింహులు.ఎర్ర మమత.కస్తూరి కవిత. సుంచు కవిత. కొడుదుల సిద్దయ్య.కడప లక్ష్మి. జేరి పోతుల ఇంద్ర. కృష్ణ.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో



**ఏటూరునాగారం, ఆగస్టు 03(జనంసాక్షి).** సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరీతగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకి ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్‌లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు దరఖాస్తులు ప్రాజెక్ట్ అధికారికి స్వయంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో జి ప్రతాప్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ మరియు ఇంచార్జ్ ఏపివో(జి), డి జనార్ధన్ డిప్యూటి డైరెక్టర్, కె సిరేష్ హెచ్ డి ఈఈ – టీ డబ్ల్యూ, కె క్రాంతి కుమార్ డిప్యూటి డిఎం హెచ్ఓ ఐటిడిఏ, కె వాణి డిఎం జిసిసి, కొమురం ప్రభాకర్ పేసా కో-ఆర్డినేటర్ ఐటిడిఏ, ఏ కిషోర్ జియాలజిస్ట్, ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ఐటిఐ, ఎల్ శంకర్ టిఎస్ ఆర్టీసి మేనేజర్, సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొన్నారు.

# ప్రకృతిని రక్షించడం మన కర్తవ్యం

- హరితహారంలో మొక్కలు నాటిన సర్పంచ్
- మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపు



**తాండూర్, ఆగస్టు 3 (జనం సాక్షి):** మాతృ స్వరూపంగా ప్రకృతిని భావిస్తూ ఆ ప్రకృతిని రక్షించే బాధ్యతను నిర్వర్తించడం మన కర్తవ్యమని కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆకుల వెంకటేష్ అన్నారు. మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తు తరాలు మనుగడ సాగించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, ఎండాకాలంలో ఎండల తీవ్రత తగ్గి పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

# వడ్యాల్‌లో శ్రీరామ హృదయ పారాయణం

**లక్ష్మణ చందా, ఆగస్టు 3 (జనం సాక్షి)** మండలంలోని వడ్యాల్ గ్రామంలో సోమవారం రోజున తిరు నక్షత్ర శ్రీ రామ హృదయ పారాయణ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పశువుల నరేష్ మాట్లాడుతూ రామాలయం గుడి నుండి ప్రధాన వీధుల గుండా భక్తుల దర్శనార్థం తీయటం జరిగిందనీ తెలిపారు. ఈ వేడుకల్లో సర్పంచ్ పసుపుల నరేష్ , విడిసి క్యాషియర్ సల్ల రాజేంద్ర ప్రసాద్, సందుగారి సత్యనారాయణ , దొడ్లే డిన్ను , కొప్పుల భీమేష్ , మరియు మహిళలు రజిత రాజమణి , లావణ్య, గంగోత్రి, ఇతర మహిళ భక్తులు పాల్గొనటం జరిగింది.

# ఫార్మర్ రిజిస్టర్ లేకుంటే ఎరువులు అందవు

**చింతలమానపల్లి ఆగస్టు 3 (జనం సాక్షి )** కేంద్ర ఎరువుల బుకింగ్ యాప్ పై అందరికీ అవగాహన ఉండాలి సోమవారం రోజున చింతలమానపల్లి అగ్రికల్చర్ అధికారి కార్తిషా రైతులకు సూచించిన సూచన మేరకు ఆగస్టు 6 తేదీ నుండి కేంద్ర ఎరువుల బుకింగ్ యాప్ అమల్లో రానుంది కావున ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రీ చేసుకొని గతంలొ యూరియా యాప్‌లో యూరియా తీసుకున్న విధంగానే ప్రస్తుతం డీఏపీ ఫొటోస్ కాంప్లెక్స్ ఎరువులు ఏదైనా యాప్ ద్వారానే కొనుగోలు జరుగుతుంది కావున రైతులు అందరూ అగ్రికల్చర్ ఏఈఓ లతో ఫార్మర్ రిజిస్టర్ చేయించుకొని తమకు అవసరమైన ఎరువులను బుకింగ్ యాప్ ద్వారా కొనుగోలు చేయాలని తెలిపారు

# రైతుల భూముల్లో జోక్యం చేసుకోవద్దు కొయ్యల ఏమాజి



**నెన్నెల, ఆగస్టు 3 (జనం సాక్షి)** వేమనపల్లి, రైతులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీశాఖ అధికారులు జోక్యం చేసుకుని వేధింపులకు పాల్పడటం సరికాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి అన్నారు. వేమనపల్లి మండలం బుయ్యారం శివారులో రైతుల సాగు భూములను బీజేపీ నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ, గత యాభై ఏళ్లుగా రైతులు సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసినప్పటికీ, ఇటీవల అటవీశాఖ అధికారులు తప్పుడు కేసులు నమోదు చేసి రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. రైతులను పొలాల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం వల్ల వారి జీవనోపాధి దెబ్బతింటోందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఈ సమస్యపై స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. రైతుల భూముల్లో జోక్యం చేసుకోవద్దని అటవీశాఖ అధికారులను హెచ్చరిస్తూ, వేధింపులు కొనసాగితే బాధిత రైతులతో కలిసి అటవీశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రవికుమార్, నాయకులు పులగం తిరుపతి, కేశవరెడ్డి, గోవర్ధన్, లావణ్య, శ్రావణ్ కుమార్, నర్సింగ్, ముల్కల సత్యనారాయణ, ముడిమడుగుల శంకర్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు: కలెక్టర్




**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 3 (జనంసాక్షి):** జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ భారతి, ప్రజావాణి, సీఎం ప్రజావాణి, రెవెన్యూ సదస్సులు, సదాబైనామా తదితర భూ సమస్యలకు సంబంధించిన దీర్ఘకాలిక దరఖాస్తులను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. తిరస్కరించే దరఖాస్తులకు స్పష్టమైన కారణాలు నమోదు చేయాలని, భూముల సర్వే, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తూ, ప్రభుత్వ నిబంధనల మేరకు 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారానే ఇసుక విక్రయాలు జరిగేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవులగూడ యూటర్న్ పునరుద్ధరించాలి



BHARATHIYA JANATHA PARTY

MALRAJ RAMBABU

**రెబ్బెన,ఆగస్టు03(జనం సాక్షి):** రెబ్బెన మండలం దేవులగూడ గిరిజన గ్రామం వద్ద జాతీయ రహదారి-363పై మూసివేసిన యూటర్న్‌ను వెంటనే పునరుద్ధరించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మల్రాజు రాంబాబు కోరారు. ఈ మేరకు సోమవారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. దేవులగూడలో 150 కుటుంబాలు, సుమారు 500 మంది నివసిస్తున్నారని, గ్రామం మధ్యగా నాలుగు వరుసల జాతీయ రహదారి వెళ్లడంతో గతంలో ఏర్పాటు చేసిన యూటర్న్‌ను ఇటీవల మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఐదు నుంచి ఆరు కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తోందన్నారు. అలాగే ఎడవల్లి, పులికుంట గిరిజన గ్రామాలకు సర్వీస్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలపై గతంలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్ర దృష్టికి తీసుకెళ్లగా పీఎంఓ కార్యాలయం నుంచి లేఖ కూడా వచ్చిందని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత ఎన్ హెచ్ ఏ ఐ అధికారులకు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

## ఎస్ఆర్పీ3,3ఎ గనిలో అభినందన సమావేశం



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** వార్షిక భద్రత పక్షోత్సవాల ప్రధానోత్సవంలో ఎస్ఆర్పీ 3,3ఎ సింగరేణి బొగ్గు గని రెండు ప్రథమ బహుమతులు పొందిన సందర్భంగా సోమవారం గని ప్రాంగణంలో అభినందన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏరియా సింగరేణి జీఎం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ భద్రతా పక్షత్సవాల బహుమతి ప్రధానోత్సవంలో సింగరేణిలోనే అత్యధిక బహుమతులతో శ్రీరాంపూర్ ఏరియా ప్రథమ స్థానంలో నిలిచింది అన్నారు.ఈ బహుమతులు ఏరియాలో రక్షణకు ఇస్తున్న ప్రాధాన్యతకు తార్కణం అన్నారు.గ్రూప్ 3లో ఓవరాల్గా ఎస్ఆర్పీ3,3 గని మొదటి బహుమతి సాధించటంతో పాటు ఫస్ట్ ఏయిడ్లోను మొదటి బహుమతి సాధించిందని తెలిపారు.కార్యక్రమంలో బహుమతులను సేఫ్టీ కమిటీ సభ్యులకు జీఎం చేతుల మీదుగా అందజేశారు.గనికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావటంలో కృషిచేసిన సేఫ్టీకమిటీ సభ్యులు,ఫస్ట్ ఏయిడ్ బృందానికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ప్రమాదాలు జరిగినపుడు మందలించటం,బహుమతులు సాధించినపుడు అభినందిచినప్పుడే మెరుగైన ఫలితాలు సాధ్యం అన్నారు.ఇటీవల వరుసగా ప్రమాదాలు జరగటం అందులో ఎక్కువ ప్రమాదలు హాలేజ్లో జరగటం దురదృష్టకరం అన్నారు.ముఖ్యంగా హాలేజ్, ఎలక్ట్రికల్, ఎక్స్ప్లోజీవ్ విభాగాలలో ప్రమాదాలు క్షమార్హం కాదు కావున మళ్లీ అవి పునరావృతం కాకుండా బహుమతుల స్ఫూర్తిలో రక్షణతో కూడిన నాణ్యమైన వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ రవికుమార్,మేనేజర్ వెంకట్ రావు,ఏఎస్ఓ విజయ్ కుమార్,గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా,డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముస్కె సమ్మయ్య,రక్షణ అధికారి మహేందర్,సంక్షేమ అధికారి వెంకన్న,పిట్ సెక్రటరీ మురళీ చౌదరి,అధికారులు,మైనింగ్ స్టాఫ్,సూపర్ వైజర్లు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వడ్డేపల్లి చెరువు 80 ఫీట్ల నాలా బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి



**వరంగల్ ఎంజీఎం, ఆగష్టు 3(జనంసాక్షి):** 13 వ డివిజన్ లోని దేశాయి పేట శివారు చిన్న వడ్డే పల్లి చెరువుకు 80 ఫీట్ల నాలా ఉన్నది, అట్టి నాలా బఫర్ జోన్లో భారీ భవన సముదాయం అక్రమశీగా నిర్మాణం జరుగుతున్నది, సుప్రీం కోర్టు తీర్పు కు విరుద్ధంగా నాలా బఫర్ జోన్లో జి డబ్ల్యూ ఎం సి పర్మిషన్ ఎలా ఇచ్చిందని, వెంటనే కమీషనర్ విచారణ చేపట్టి ఇచ్చిన పర్మిషన్ను రద్దు చేసి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి చెరువు నాలా బఫర్ జోన్ను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మణ్, పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్, మంజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పోతన వెంకటేశ్వర్లు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ మ్యాన్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

### యూఈఈయూ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆన్ మ్యాన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. సోమవారం భూపాలపల్లిలోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, రాజేందర్ దేవేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూఈఈయూ జిల్లా కార్యదర్శి, మోత్కూరి కోటి, జిల్లా అధ్యక్షుడు, కొసరి భాస్కర్, జిల్లా ట్రెజరర్, ఎం.డి. అంకుషావళి తో పాటు వివిధ సర్కిళ్ల నాయకులు, సుమారు 50 మంది ఆన్ మ్యాన్ కార్మికులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఆన్ మ్యాన్ కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి విద్యుత్ సేవలు అందిస్తున్నారని, కానీ ఉద్యోగ భద్రత, సేఫ్టీ పరికరాలు లేవని తెలిపారు. విద్యుత్ షాక్ తో మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అందరికీ సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని, ఆన్ మ్యాన్ లను శాశ్వతం చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని కోరారు. డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# కోతకు గురైన రోడ్డు ఆగిపోయిన బస్సు

- పరందోలి,ముకధంగూడ గ్రామస్తుల అవస్థలు.
- ఉమ్రి గ్రామం వరకే ఆర్టీసీ బస్సు.
- అటవీ అనుమతులు లేక నిలిచిన బీటీ రోడ్డు పనులు.



**కేరమేరీ, ఆగస్టు3 (జనంసాక్షి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరీ మండలం పరందోలి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైంది. దీంతో గ్రామస్తుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఉమ్రి క్రాస్ రోడ్ నుంచి పరండోలి వరకు సుమారు 5 కి.మీ మేర రోడ్డు కోతకు గురై గుంతలు, బురదతో నిండిపోయింది. ఈ రోడ్డునే నమ్ముకుని పరండోలితో పాటు చుట్టుపక్కల కోట, ముఖదంగూడ, మహారాజుగూడా, కోట శంకర్లోది, లెండిజాలా గ్రామాల ప్రజలు మండల కేంద్రం, ఆసుపత్రి, మార్కెట్ కు వెళ్తుంటారు.

### ఆర్టీసీ బస్సు సర్వీస్ నిలిపివేత

రోడ్డు అధ్వానంగా మారడంతో ఆదిలాబాద్ డిపో నుంచి పరండోలికి వచ్చే ఆర్టీసీ బస్సు సర్వీసును అధికారులు ఉమ్రి గ్రామం వరకే నిలిపివేశారు. దీంతో పరండోలి గ్రామస్తులు 4 కి.మీ నడిచి వెళ్లి బస్సు ఎక్కాల్సిన దుస్థితి ఏర్పడింది. విద్యార్థులు, రోగులు, వృద్ధులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే నడిచి వెళ్లడం కూడా అసాధ్యంగా మారింది.

### అటవీ అనుమతుల్లో జాప్యం

గతంలో ఈ రహదారికి బిటి రోడ్డు మంజూరైనప్పటికీ, రహదారి అటవీ ప్రాంతం గుండా వెళ్తుండటంతో అదిలాబాద్ అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వలేదు. దీంతో పంచాయతీరాజ్ శాఖ వారు రోడ్డు పనులను నిలిపివేశారు. అటవీశాఖ, పంచాయతీరాజ్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో మంజూరైన రోడ్డు కాగితాలకే పరిమితమైంది.

### ప్రజల డిమాండ్

మాకు బస్సు సౌకర్యం కూడా పోయింది. రోగం వస్తే ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితి కోతకు గురైన రహదారితో అంబులెన్స్ కూడా గ్రామానికి చేరుకొని పరిస్థితి. జిల్లా కలెక్టర్ గారు, స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించాలి అని గ్రామస్తులు కోరుతున్నారు. ఉమ్రి క్రాస్ రోడ్ నుంచి పరండోలి వరకు వెంటనే బీటీ రోడ్డు వేసి, ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

### మహబూబాబాద్ జిల్లాలో గుడుంబా స్థావారాలపై

# ఎక్సైజ్ శాఖ మెరుపు దాడుల్లో 9 కేసులు నమోదు

- అదుపులో నిందితులు.
- గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి వెల్లడి.



**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (జనం సాక్షి):** వరంగల్ డిప్యూటీ కమిషనర్ హెచ్. దత్తురాజు గౌడ్, ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె. నవీన్ కుమార్, మహబూబాబాద్ డీపీఈవో పి. కరంచంద్ ఆదేశాల మేరకు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం ఇనుగుర్తి మండలలలో అక్రమ నాటు సారా కేంద్రాలపై సోమవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి మాట్లాడుతూ కేసముద్రంలోని గిర్ని తండ, ఎన్టీఆర్ నగర్, కట్టుకాలువ తండ, బ్రహ్మంగారిగుడి తండ, కొత్తూరు గ్రామం, ఇనుగుర్తి మండలం లాలు తండ ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో తొమ్మిది మందిపై కేసులు నమోదు చేసి, వారిని అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు, దాడుల్లో 30 లీటర్ల నాటు సారా, 20 కిలోల బెల్లం, 5 కిలోల పటిక స్వాధీనం చేసుకోగా, సుమారు 1,100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. కేసులు నమోదు చేసిన వారిలో బానోత్ సరస్వతి, ఆంగోత్ విజయ, భానోత్ బద్రి, నూనె ముత్తమ్మ, జాటోత్ బంగారి, బానోత్ గాయి, వాంకుడోత్ సోనీ, భానోత్ సునీతలు ఉన్నాని వీరిలో ఏడుగురిని కేసముద్రం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారని అన్నారు. నాటు సారా తయారీ, విక్రయాలు, కొనుగోలు, రవాణాతో పాటు బెల్లం, పటిక, చెక్కర, ఈస్ట్ వంటి ముడి పదార్థాలను అక్రమంగా నిల్వ చేసినా లేదా రవాణా చేసినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ బిక్షపతి హెచ్చరించారు. రానున్న రోజుల్లో ఇలాంటి దాడులను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్లు నాగయ్య, చంద్రశేఖర్, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ నీరజ, ఎస్సై కిరీటి, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్, ఎస్సై ఎస్. రాజేశ్వరి, ట్రైనీ ఎస్సై ఎస్. సంతోష్, కాజీపేట ఎస్సై తిరుపతితో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మిక న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### సిపిఎం పార్టీ పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్



**పరకాల, ఆగస్టు 3, (జనం సాక్షి ):** పరకాల పట్టణంలో పనిచేస్తున్న మున్సిపాలిటీ కార్మికులకు చెప్పులు సబ్బులు నూనెలు రేణు కోట్లు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికులు చేస్తున్న డిమాండ్లు న్యాయమైనవని వాటిని తక్షణమే మున్సిపాలిటీ అధికారులు పాలకవర్గం తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ డిమాండ్ చేశారు.రోజు మున్సిపాలిటీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు సిపిఎం పార్టీగా మద్దతు తెలియజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండనక వాననక పరకాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న మున్సిపాలిటీ కార్మికులకు రక్షణ కవచాలైన చెప్పులు, సబ్బులు, నూనెలు, గ్లౌజులు, మాస్కులు, రేనుకోట్లు మున్సిపాలిటీ పాలకవర్గం ఇవ్వకపోవడం అన్యాయమని ఆయన అన్నారు. ఇప్పటికైనా వీరినయమైన డిమాండ్లను పాలకవర్గం పరిష్కరించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని కళ్యాణ్ హెచ్చరించారు.

# పరకాల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావాలి

**● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పగడాల కాళీ ప్రసాద్ రావు**

**పరకాల, ఆగస్టు 2, (జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించిన అనంతరం, కోట్ల రూపాయలతో నిర్మించిన 100 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ముందు పరకాల-హనుమకొండ ప్రధాన రహదారిపై భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు డా. సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రెండు రోజుల క్రితం తెల్లవారుజామున పురిటి



నొప్పులతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన స్వర్ణలత అనే గర్భిణీకి డ్యూటీలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో 108 అంబులెన్స్‌లో వరంగల్‌కు తరలించాల్సి వచ్చిందని, మార్గమధ్యంలోనే ప్రసవం జరగడం ప్రభుత్వ వైద్య వ్యవస్థ వైఫల్యానికి అద్దం పడుతోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడం, వైద్యులు సమయానికి అందుబాటులో లేకపోవడం, వార్డుల్లో ఫ్యాన్లు, మరుగుదొడ్లు సరిగా లేకపోవడం, సాధారణ జ్వర రక్త పరీక్షల కోసం కూడా నమూనాలను వరంగల్‌కు పంపాల్సిన పరిస్థితి ఉండటం ప్రభుత్వ పాలనకు నిదర్శనమని విమర్శించారు. నెల రోజుల్లోగా 100 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రారంభించి, అన్ని వైద్య పోస్టులను భర్తీ చేసి, అవసరమైన పరికరాలు, సిబ్బందిని నియమించాలి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. జయంతిలాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయ్ కుమార్, బెజ్జంకి పూర్ణచారి, ఆకుల లావణ్య శ్రీధర్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, బీజేపీ నాయకులు దగ్గు విజేందర్ రావు, సిరంగి సతీష్ కుమార్, మార్త రాజభద్రయ్య, ఎరుకల దివాకర్, కాసాగాని రాజ్‌కుమార్, దంచనాదుల సత్యనారాయణ, మిడిదొడ్డి నరేష్, దుబాసి కృష్ణప్రసాద్, దంచనాదుల కిరణ్, కానుగుల గోపీనాథ్, ముత్యాల దేవేందర్, కుంట మల్ల గణేష్, పిట్ట కిషోర్, తడక పూర్ణచందర్, కొలనుపాక రేవంత్ సిద్దు, కక్కు రాజు, గుణిగంటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-2026 విజయవంతం

ఈ ఆపరేషన్‌లో జిల్లా పోలీసు శాఖతో పాటు కార్మిక శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, బాలల సంక్షేమ కమిటీ (సిడబ్ల్యూసి), చైల్డ్‌లైన్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేశాయి. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు,వీధి బాలలు లేదా ప్రమాదంలో ఉన్న చిన్నారులు కనిపిస్తే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసు శాఖ ప్రజలను కోరింది. ఈ కార్యక్రమంలో బిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్,డిడబ్ల్యూఓ ప్రేమలత పాల్గొన్నారు, డిఎల్ఓ వినోద మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

సమస్య, గత మూడు నెలల నుండి మెషిన్ భగీరథ నీరు గ్రామ ప్రజలకు అందడం లేదని తెలుపగా వెంటనే అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మీతో సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఆయా గ్రామాల పెండింగ్ లో ఉన్న బిల్లులు,నూతనంగా మంజూరైన పనులపై సర్పంచుల అవగాహన కల్పించారు.

**మొదటి సభకు గైర్హాజరైన సర్పంచులు:**

సర్పంచ్ ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచిన తరుణంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన మండల సమీక్ష సమావేశానికి ఆయా గ్రామాల సర్పంచులు గైర్హాజరయ్యారు. ఎలీనా ప్రభావంతో వర్షాలు లేక భూగర్భ జలాలు అంటంటిని వేల అనుకూల పంటలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన సమయం ఇది. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి ముఖ్య ఘట్టంగా ఉపయోగపడే సమీక్ష సమావేశానికి గైర్హాజరైన పెద్దంపల్లి, భాగీర్తి పేట,దుంపిల్లపల్లి,మద్దపల్లి,నాగుర్లపల్లి,రంగయ్యపల్లి గ్రామాల సర్పంచుల తీరుపై అయగ్రమాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాగా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి (లోకల్ బాడీస్), మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పాక్స్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు,పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తాం

**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 03 ( జనం సాక్షి ) :** గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని తాటి కొండ సర్పంచ్ మారపాక సుజన శ్రీనివాస్, జిట్ట గూడెం సర్పంచ్ బానోత్ బాలు, కొత్త పెల్లి సర్పంచ్ ముక్కెర సరూప రవియాదవ్ అన్నారు. మండలం లోని తాటికొండ జిట్టగూడం కొత్తపెల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారాని కి కృషి చేస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు ఎడమ కట్టమల్లు, లునావత్ రజిత రవీందర్, గోవింద్ ఇసాక్, గ్రామపంచాయతీ కార్యదర్శి లు రాజేందర్, స్వప్న రాధాకృష్ణ, ఏఈఓ శ్రావణి, వార్డు సభ్యులు అంగ న్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు

## దర్యాప్తు నాణ్యత, రికార్డుల నిర్వహణ, చట్టాలపై

# పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలి

వాంగ్మూలాల నమోదు, చార్జ్‌షీట్లు సిద్ధం చేయడం, కోర్టు సంబంధిత పత్రాలను సక్రమంగా రూపొందించడం వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. స్టేషన్ రైటర్ల బాధ్యతలను ప్రస్తావిస్తూ, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేసు రికార్డులు, అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు, బెయిల్ పత్రాలు, సమన్లు, వారెంట్లు, కోర్టు రికార్డులు తదితర అధికారిక పత్రాలను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. రికార్డుల నిర్వహణలో పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టాల్లో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి పోలీసు సిబ్బంది తమ విధులను కేవలం ఉద్యోగంగా కాకుండా ప్రజాసేవగా భావించి, శిక్షణలో నేర్చుకున్న అంశాలను రోజువారీ విధుల్లో అమలు చేయాలని సూచించారు. ఈ ప్రత్యేక శిక్షణ ద్వారా పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలు, దర్యాప్తు సామర్థ్యం, రికార్డుల నిర్వహణలో నాణ్యత మరింత మెరుగుపడి, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన పోలీసు సేవలు అందించగలరని ఎస్పీ డా. శబరీష్ పేర్కొన్నారు.

# మున్సిపాలిటీ సిబ్బంది సేవలు అభినందనీయం

**చైర్మన్ పావుశెట్టి సునీల్**

**పరకాల, ఆగస్టు 3, (జనం సాక్షి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య, వాటర్ సప్లై మరియు ఎలక్ట్రిసిటీ విభాగాల సిబ్బందికి 2025-26 సంవత్సరానికి సంబంధించిన సబ్బులు మరియు కొబ్బరి నూనె పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉంచడంలో సిబ్బంది సేవలు అభినందనీయమని తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి అవసరమైన సహకారాలు అందించడానికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్ , మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కె. ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి మరియు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గోరింటాకు వేడుకలతో సంస్కృతి పరిరక్షణ

**స్నేహితుల దినోత్సవంతో ఐక్యత సందేశం**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ అలివేణి నాగరాజు**



తొర్రూరు, ఆగస్టు 03 (జనం సాక్షి):రాధిక రాకేష్ ట్యూషన్ ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు, స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 15వ వార్డు కౌన్సిలర్ చకివేల అలివేణి నాగరాజు ముఖ్య అతిథిగాహాజరై, విద్యార్థులకు స్నేహం, ఐకమత్యం, క్రమశిక్షణ, పరస్పర,సహకారంయొక్క,ప్రాముఖ్యతను,వివరించారు. మంచి స్నేహితులు జీవితంలో గొప్ప బలం అని, విద్యార్థులు చదువుతో పాటు మంచివిలువలను,అలవరచుకుని,తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలాఎదగాలని,సూచించారు. ఈ సందర్భంగా రాధిక రాకేష్ ట్యూషన్, నిర్వాహకురాలు రాధికరాకేష్ ఎనమాల మాట్లాడుతూ ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు భారతీయసంస్కృతి,సంప్రదాయాలను గుర్తు చేసే ప్రత్యేక పండుగ అని అన్నారు. ప్రకృతి ప్రసాదించే వర్షాలతో పంటలు సమృద్ధిగా పండాలని,రైతులు,సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, ఆనందంగా, మంచి సంస్కారం కలిగిన పౌరుడిగాఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు వి.స్వాతి వి.సరిత, స్వాతి లావణ్య శ్రీదేవి సునీత శంకరమ్మ విద్యార్థులు ఆద్య, ఆయుష్మతి ,సహస్ర, వైష్ణవి, యేషాశ్రీ రాకేష్ ఎనమాల, వేధ్య ,శిశిర,అనన్య,ఆద్య,శివాని ,హరిణి,తరణి,ఆశ్రిత,రుత్విక ,నిత్య ,బ్రహ్మణి, లక్కి, రుచిక, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

**లక్ష రూపాయల విలువైన మద్యం స్వాధీనం**

**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 03 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో బెల్ట్ షాపు లపై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో లక్ష రూపాయల విలువైన మధ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. అదేవిధంగా పట్టణ కేంద్రం లోని బస్టాండ్ ముందుగాల బెల్ట్ షాప్ లో ఆకస్మిక దాడులు నిర్వహించి మద్యాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. మద్యం బాటిల్లను సీజ్ చేసి బెల్ట్ షాపులు షాపుల నిర్వాహకులపై కేసు లు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మండల సోషల్ మీడియా అధ్యక్షుడిగా పొన్న రాజేష్



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 03 ( జనం సాక్షి ) :** బీసీ ఇంటలెక్చువల్ ఫోరం స్టేషన్ఘన్పూర్ మండల శాఖ సోషల్ మీడియా అధ్యక్షుడిగా పొన్న రాజేష్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సోమవారం ఫోరం జిల్లా అధ్యక్షుడు గద్దె అనిల్ కుమార్ గౌడ్ పొన్న రాజేష్ కీ అందజేశారు. ఈ సందర్భంగా పొన్న రాజేష్ మాట్లాడుతూ తన కు ఈ అవకాశమిచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవికి ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి,కాకతీయ యూనివర్సి టీ ప్రొఫెసర్ కి జనగాం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ గౌడ్ కి, ప్రధాన కార్యదర్శి మారగోని సిద్దయ్య గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. తన శక్తి వంచన లేకుండా మండలంలో బీసీ ఇంటలెక్చువ ల్ ఫోరమ్ సోషల్ మీడియా బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# అక్రమంగా సిఎంఆర్ వరి ధాన్యాన్ని దారి మళ్లించిన మిల్లర్లకు రిమాండ్

**శాయంపేట, ఆగస్టు3( జనం సాక్షి) :** గట్లకనిపర్తి రైస్ మిల్లులలో సిఎంఆర్ వరి ధాన్యం అవకతవకలు పాల్పడ్డ ఇద్దరు రైస్ మిల్లు యజమానులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఏసీపీ తెలిపారు. ఏసిపి సతీష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం గట్ల కానుపర్తి గ్రామానికి చెందిన లక్ష్మీ నరసింహ రైస్ మిల్లు యజమాని చౌళ్ళ లక్ష్మణ్ రావు , శ్రీ వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని పెంచాల కిరణ్ ప్రభుత్వం సీఎంఆర్ విధానంలో ఐకెపి కేంద్రాల ద్వారా సేకరించిన వరి ధాన్యాన్ని మిల్లు యజమానులు మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగిస్తే ప్రభుత్వం ప్రతి క్వింటాలకు 50 రూపాయల చొప్పున మిల్లింగ్ చార్జీలు చెల్లిస్తుంది కానీ, సంబంధిత రైస్ మిల్లుల యాజమానులు ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా దారి మళ్లించి, ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం కలిగించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.